Sweken IT Solutions
Technology at your Finger-tips
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES
PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళంలో అన్ని జిల్లాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 196 విశాఖపట్నం, 17 మే 2025 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ట్రంప్ ముఖాన డంప్!



ప్రపంచంలో సొంతంగా అతి పెద్ద ప్రైవేట్ జెట్స్ శ్రేణి కలిగిన యజమానుల్లో ఖతార్ రాజకుటుంబం ఒకటి. తమకు ఆర్థిక భారంగా పరిణమించిన కొన్ని భారీ విమానాలను అది తాపీగా వదిలించుకుంటోంది. ప్రయోజనం లేని, నిర్వహణ భారం మితిమీరిన 'తెల్ల ఏనుగు' లాంటి తమ 'బోయింగ్ 747 జంబో'ను అచ్చం రాజకుటుంబం లాగే పోషించగల డొనాల్డ్ ట్రంప్ లాంటి సరైన వ్యక్తిని ఖతార్ రాజకుటుంబం ఎట్టకేలకు పట్టుకోగలిగింది!.

వార్త 8వ పేజీలో

## ఏపీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు

### - మంత్రి నారా లోకేశ్




**గుత్తి, (విశాఖ సమాచారమ్):-** విశాఖ సమాచారం: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వివిధ సంస్థలు పెట్టుబడి పెట్టేందుకు సీఎం చంద్రబాబు బ్రాండే కారణమని చెప్పారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లిలో రెన్యూ

(మిగతా 2లో)

## రికార్డు సృష్టించేలా విశాఖలో యోగా డే

### - సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం
### - 21న ప్రధాని మోదీ హాజరు

**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలన్నారు. జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని మోదీ యోగాసనాలు వేస్తారని, ఆర్‌కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో



యోగా డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సీఎం అన్నారు.

## భూవివాదాల పరిష్కారానికి 'నక్షా' : మంత్రి నారాయణ



**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** రెవెన్యూ రికార్డుల అమలు, భూవివాదాల పరిష్కారానికి నక్షా కార్యక్రమం నిర్వహించున్నట్లు ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భూరికార్డుల డిజిటలైజేషన్‌పై నిర్వహించిన జాతీయస్థాయి కార్యశాలలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి మంత్రి నారాయణ పాల్గొన్నారు. పట్టణాల్లో పారదర్శక, సమర్థ పాలన కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "పైలట్ ప్రాజెక్టు కింద దేశంలోని 152 మున్సిపాలిటీల్లో భూసర్వే చేస్తారు. ఏపీలో 10 మున్సిపాలిటీలు ఎంపికయ్యాయి. 9.5 లక్షల ఆస్తులను సర్వే చేసి డిజిటలైజేషన్

(మిగతా 2లో)

## డిప్యూటీ మేయర్‌గా జనసేనకు అవకాశం?



### 43వ కార్పొరేటర్ ఉషశ్రీ వైపు మొగ్గు!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖ డిప్యూటీ మేయర్ ఎవరు? ఇప్పుడిదే అంశం విశాఖలో హాట్ టాపిక్‌గా మారింది. మేయర్ ఇప్పటికే పీలా శ్రీనివాస్ ను కుర్చీలో కూర్చోబెట్టిన టీడీపీ నేతలు, డిప్యూటీ మేయర్ కూడా తమ వాళ్లనే కూర్చోబెట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అయితే మేయర్ పదవిని టీడీపీకి ఇచ్చారు కాబట్టి డిప్యూటీ మేయర్ పదవిని తమకు అప్పగించాలంటూ జనసేన కార్పొరేటర్లు పట్టుబడుతున్నారు. ఇదే విషయాన్ని వారంతా ఇప్పటికే జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో పాటు మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి కూడా తీసుకు వెళ్లారు. దీంతో టీడీపీ, జనసేన మధ్యే ప్రధాన పోటీ కనబడుతోంది. ఈ నెల 19న ప్రస్తుత డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పూర్తి మెజార్టీ కలిగి ఉన్న కూటమి పార్టీలు డిప్యూటీ మేయర్ పదవిని కూడా కైవసం చేసుకునే అవకాశం ఉండడంతో తమకు కావాలంటే

(మిగతా 2లో)

## పర్యావరణ సమతుల్యత పాటిస్తూనే పారిశ్రామికాభివృద్ధి

### సస్టైనబిలిటీ సమ్మిట్ - 2025 సదస్సులో మంత్రి కొండపల్లి శ్రీనివాస్
### ఏపీ ఆర్థిక వృద్ధికి విశాఖ అద్వితీయ చోదక శక్తి: కలెక్టర్ హరేంధిర ప్రసాద్








**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** పర్యావరణ పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూనే పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని, ఆ దిశగా అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని, పర్యావరణ సమతుల్యత పాటిస్తున్నామని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సీఐఐ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విశాఖపట్టణం నోవాటెల్ హోటల్లో శుక్రవారం జరిగిన సస్టైనబిలిటీ సమ్మిట్ - 2025లో ముఖ్య అతిథిగా భాగస్వామ్యమయ్యారు. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశాల మేరకు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర సాధనలో కీలకంగా వ్యవహరిస్తున్నామని, దానికి అనుగుణంగా ప్రతి మూడో శనివారం పరిసరాల పరిశుభ్రతను చేపడుతున్నామని వివరించారు. క్లీన్ అండ్ గ్రీన్ ఆంధ్రప్రదేశ ఆవిర్భావానికి అడుగులు వేస్తున్నామని, వాతావరణ సమతుల్యతను పాటిస్తూ అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామని ఉద్ఘాటించారు. దానిలో భాగంగానే 4.0 ఎంఎస్ఎంఈ పాలసీని రూపొందించామని, ఒన్ ఫ్యామిలీ ఒన్ ఎంటర్ప్రెన్యూర్ కాన్సెప్ట్ కు ప్రాధాన్యత ఇస్తూ తగిన సహాయ, సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో గ్రీన్ ఫీల్డ్ ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పుతున్నామని మంత్రి గుర్తు చేశారు. సోలార్, పంప్డ్ ఎనర్జీ, బయో ఇంధన వనరులతో కూడిన 20 గిగా వాట్ల విద్యుత్ ఇంధన వనరుల ఉత్పత్తికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని, ప్రత్యేక ప్రాజెక్టుల రూపకల్పనలో కార్యసాధనలోకి పేర్కొన్నారు. సర్క్యులర్ ఎకానమీ, సస్టైనబిలిటీ డెవలప్మెంట్, పర్యావరణ హిత తదితర ఉద్దేశాలకు ప్రాధాన్యత ఇస్తూ స్వర్ణాంధ్ర ఏ 2047 సాధనకు అవిరళ కృషి చేస్తామని మంత్రి ఉద్ఘాటించారు.

**విశిష్ట నగరం విశాఖ: కలెక్టర్**

విశాఖపట్టణం ఎన్నో విశిష్టతలు కలిగి ఉన్న నగరమని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఇదొక చోదక శక్తి అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభివర్ణించారు. రాష్ట్రంలోనే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థలో, జీడీపీ రేషియోలో కూడా విశాఖపట్టణం కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సువిశాలమైన తీరం, ఉత్పాదకత కలిగిన మావన వనరులు ఉన్నాయని గుర్తు చేశారు. పారిశ్రామిక అభివృద్ధికి, పాలసీలకు అనుగుణంగా జిల్లాలో చర్యలు చేపడుతున్నామని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, ధాన్ ఫౌండేషన్ సహాయంతో ఇప్పటికే పలు పనులు చేశామని గుర్తు చేశారు. తీర ప్రాంత రక్షణకు, అర్బన్ ఫుడ్ మేనేజ్మెంటుకు తగిన చర్యలు

(మిగతా 2లో)

## త్వరలోనే పుతిన్‌తో భేటీ: ట్రంప్



అబుదాబీ: రష్యా - ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తుర్కియే వేదికగా ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు మొదలయ్యాయి. అయితే, వీటికి పుతిన్ గైర్హాజరయ్యారు. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే తాను పుతిన్‌తో ముఖాముఖి భేటీ కానున్నట్లు తెలిపారు.

పశ్చిమాసియా పర్యటన ముగించుకుని ట్రంప్ అమెరికా తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన.. రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చల అంశాన్ని ప్రస్తావించారు. "ఈ చర్చలకు పుతిన్ హాజరుకాకపోవడం నన్నేమీ ఆశ్చర్యపర్చలేదు. ఎందుకంటే నేను లేకుండా ఆయన అక్కడకు వెళ్లరు. బహుశా మేమిద్దరం కలుసుకునే సమయం వచ్చినట్లు ఉంది. వీలైనంత త్వరలోనే పుతిన్‌తో నేను ముఖాముఖిగా సమావేశమవుతా" అని ట్రంప్ వెల్లడించారు. తన కుమార్తె టిఫనీ బిడ్డకు జన్మనిచ్చిందని, అందుకే తాను వెంటనే అమెరికా వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

30 రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలంటూ అమెరికా చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ అంగీకరించిన విషయం తెలిసిందే. అయితే రష్యా మాత్రం ఎలాంటి నిర్ణయమూ చెప్పలేదు. ఈ క్రమంలోనే తుర్కియే వేదికగా ఇరు దేశాలు శాంతి చర్చలు ప్రారంభించాయి. మూడేళ్ల యుద్ధంలో ఇరు దేశాల మధ్య నేరుగా చర్చలు జరగడం ఇదే తొలిసారి. దీనికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తన బృందంతో హాజరయ్యారు. కానీ, పుతిన్ మాత్రం తన స్థానంలో కేవలం ప్రతినిధుల బృందాన్ని పంపించారు. దీనిపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. యుద్ధాన్ని ముగించడం రష్యాకు ఇష్టం లేదని ఆరోపించారు.

## భారత్ సమీపంలో చైనా గూఢచారి నౌక

### పాక్‌కు సాయం చేసేందుకేనా?




**ఇంటర్నెట్‌డెస్క్:** పాకిస్థాన్ సహా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసేందుకు మన బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ జరిగిన వెంటనే భారత జలాల్లో చైనాకు చెందిన గూఢచారి నౌక ' డ యాంగ్ హిహో' కదలికలు కనిపించడం చర్చనీయాంశమైంది. ఇది పాక్-చైనా బంధాన్ని తెలిపేలా ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనం రాసుకొచ్చింది.

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో చైనా నౌక భారత జలాలకు సమీపంలో సంచరించడం పలు అనుమానాలకు తావిచ్చింది. మన సముద్ర జలాల్లోని భారత నౌకల కదలికలు, నిఘా, ప్రతిస్పందన సామర్థ్యాన్ని, జలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో చైనా పసిగట్టే అవకాశం ఉందని ఆ వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో ఉత్తరం వైపు మన నౌకాదళం అత్యంత అప్రమత్తమైన సంగతి తెలిసిందే. ఐఎన్ఎస్ విక్రాంత్ , బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది.

ఆ గూఢచారి నౌకకు ఉన్న అధునాతన సెన్సర్లతో ఐఎన్ఎస్ విక్రాంత్ సహా భారత యుద్ధ నౌకల కదలికలను పసిగట్టేందుకు వీలుంది.

పాక్‌కు తమ మద్దతు ఉందని సంకేతాలు పంపేందుకు, నిఘా సమాచారాన్ని సేకరించేందుకు ఈ మోహరింపు ఉపయోగించుకొని ఉండొచ్చని అనుమానాలు. ఒకవేళ పాకిస్థాన్‌లోని కరాచీపై భారత్ దాడి చేసేందుకు సన్నాహాలు చేస్తే, వాటిని ముందుగానే పసిగట్టి, సదరు సమాచారాన్ని పాకిస్థాన్‌కు తెలియజేసేలా ఈ మోహరింపు ఉండి ఉండొచ్చు.

చైనా ప్రతిష్ఠాత్మక బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ (బీఆర్ఐ) కింద చైనా-పాకిసాన్ ఎకనామిక్

(మిగతా 2లో)

## గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడి

### 82మంది మృతి



**ఇంటర్నెట్‌డెస్క్:** ఇజ్రాయెల్- హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. గాజాపై వరుస దాడుల్లో టెల్‌అవీవ్ విరుచుకుపడుతోంది. తాజాగా దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్, దేర్ అల్-బలా నగర శివార్లపై వైమానిక దాడులు చేసింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు కొనసాగిన ఈ దాడుల్లో 82 మంది మృతి చెందినట్లు అక్కడి ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

మృతదేహాలను నాజర్ ఆస్పత్రికి తరలించారని ఆరోగ్య అధికారులు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ప్రాచ్యం పర్యటనలో ఉండగా గాజాపై ఇజ్రాయెల్ విస్తృతమైన దాడులకు పాల్పడడం గమనార్హం. కాగా తాజా దాడులపై ఇజ్రాయెల్ సైన్యం ఎటువంటి ప్రకటనా చేయలేదు. బుధవారం టెల్‌అవీవ్ గాజాపై చేసిన దాడుల్లోనూ 70 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

ఇటీవల అగ్రరాజ్యం మధ్యవర్తిత్వంతో హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో ఇరువర్గాలు బందీలను విడుదల చేస్తున్నాయి. గాజాతో యుద్ధంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇటీవల మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాలో తమ యుద్ధాన్ని ఆపడానికి ఎటువంటి మార్గం లేదని స్పష్టంచేశారు. హూతీలు తమపై దాడులు జరపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హూతీలను కచ్చితంగా ఎదురుదెబ్బ తీస్తామన్న ఆయన గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈసారి దాడులు మామూలుగా ఉండవని.. బాంబుల మోతలతో హోరెత్తుతాయని హెచ్చరించారు. దీంతో యుద్ధ విరమణ ఆశలు సన్నగిల్లాయి.

గాజాలోని పాలస్తీనియన్లు ఖాళీ చేయాలని గతంలో ప్రతిపాదించిన ట్రంప్ పశ్చిమాసియాలో

(మిగతా 2లో)

# కూటమి ప్రభుత్వం పనితీరు బాగుందంటున్న 72% ప్రజలు. - బుద్ధ నాగ జగదీష్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** కూటమి ప్రభుత్వ%శీ% సంవత్సరం కాలం పూర్తి అయిన సందర్భంగా పయనీర్ పోల్ స్ట్రాటజీ సర్వే రిపోర్టులో ఆసక్తికరమైన వంటి విషయాలు ప్రజలు వెల్లడించారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన పై, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనితీరుపైన, విద్య ఐటీ శాఖ నారా లోకేష్ పని తీరు పైన, కేంద్ర ప్రభుత్వం ప్రధాన మోడీ సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలు కూటమి ప్రభుత్వంపై 72% మంది సంపూర్ణమైన మద్దతును తెలియజేశారని, అదే సమయములో ప్రతిపక్షనేతగా జగన్ రెడ్డి వైఫల్యం చెందారని, 65% మంది వ్యతిరేకించారని తెలుగుదేశం పార్టీ మాజీ శాసన మండల సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న పార్లమెంటు కార్యాలయంలో ఈ నెల 27 28 29 మహానాడు విజయవంతం చేయడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. ప్రజలు నమ్మకంతో ఎన్నికైన కూటమి ప్రభుత్వం యువతరానికి బాసటగా నిలవడానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఇప్పటికే పారిశ్రామిక వ్యాఖ్యలతో 8, లక్షల 50 వేల కోట్లతో ఒప్పందాలు జరిగాయని, తద్వారా యువతరానికి 4 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి చర్యలు తీసుకున్నారని, ఐదు సంవత్సరాలు కాలంలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఎన్నికల హామీ ప్రకారం ప్రణాళిక సిద్ధం చేశారని నాగ జగదీష్ అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, సాగునీరు తాగునీరు ప్రాజెక్టు అయిన పోలవరం త్వరితగతంగా నిర్మాణాలు చేపట్టారని దీని మూలంగా లక్షలాది అసంఘటిత కార్మికులకు చేతినిండా పని దొరికి ఉపాధి మెరుగ్గా ఉందని, అదేవిధంగా అన్ని జిల్లాల్లో పరిశ్రమలు, ఆయా జిల్లాలలో భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా రాయలసీమ కోస్తా ఆంధ్ర కు ఏ ఏ పరిశ్రమలు తీసుకురావాలో ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని, నాగ జగదీష్ అన్నారు. ఈ సర్వేలో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ కు జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాలేదని 70 శాతం ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేశారని అన్నారు., రానున్న కాలం జగన్ కి జైలు జీవితం తప్పదని, అటువంటి వైసిపి ఉనికి కోల్పోయి పాదయాత్రలు చేయడానికి కూడా ఎవరు ఉండరని నాగ జగదీష్ జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు కుప్పిలి జగన్ వేదుల సూర్యప్రభ సాలాపు నాయుడు వేగి వెంకటరావు భరణికాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో వారపు సంతల్లో నీడ శిబిరాలు ఏర్పాటు చేయండి

## మీకోసంలో 75 ఫిర్యాదులు స్వీకరణ



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** వేసవిలో ఏజెన్సీ వారపు సంతల్లో షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇంచార్జి ఐటిడి ఏ పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డి ఆర్ ఓ కె. పద్మలత తో కలిసి అర్జీదారుల నుండి 75 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని వడగాల్పులు తగల కుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. గ్రామాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వారపు సంతల్లో ఆశీల పాడుకున్న కాంట్రాక్టర్లతో షెడ్ నెట్లు ఏర్పాటు చేయించాలని చెప్పారు. వర్షపు నీటి సంరక్షణ పనులు చేయాలని డ్వామా అధికారులకు సూచించారు. రోడ్ల కిరువైపుల పాఠశాల ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలలో మొక్కలు నాటాలని సూచించారు. వేసవిలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారపు సంతల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పశువులకు తాగునీటి ట్యాంకులను నిర్మించాలని అన్నారు. సూర్యఘర్ సోలార్ విద్యుత్తు పథకం పై ప్రజలకు చైతన్యవంతం చేయాలని సూచించారు. ఒక సారి వినియోగించే ప్లాసిటిక్ వినియోగం నిషేదం పక్కాగా అమలు చేయాలన్నారు. మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించారు.పిజి ఆర్ ఎస్ లో స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని అరకు వ్యాలీ మండలం హట్టగూడ గ్రామానికి చెందిన మహిళలు గొల్లోరి గంగమ్మ, జి. రాజ్య లక్ష్మి అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ముంచింగిపుట్టు మండలం మాకవరం పంచాయతీలో ఇటీవల కురిసిన వర్షాలకు జీడి తోటలకు నష్టం వాటిల్లిందని నష్ట పరిహారం మంజూరు చేయాలని ఎం. రామరాజు పడాల్ తదితరులు అర్జీ పత్రాలను అందజేసారు. పాడేరు మండలం కరకపుట్టు గ్రామానికి చెందిన కూడ నాగేశ్వరరావు పట్టాదారు పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేసారు. డుంబ్రిగడ మండలం గుంటగన్నెల గ్రామానికి చెందిన వి. జ్యోతి, వి.మరియమ్మ తదితరులు పౌల్ట్రీ షెడ్డుకు విద్యుత్తు సదుపాయం కల్పించాలని వినతి కోరారు. ముంచంగి పుట్టు మండలం మాకవరం పంచాయతీ అరబీరు గ్రామం సమీపంలో నిర్వహిస్తున్న స్టోన్ క్రషరు వలన ఇబ్బందులు పడుతున్నామని స్టోన్ క్రషరు నిర్వహణను నిలుపుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు. అనంతగిరి మండలం టెంకబుడ్డి గ్రామస్తులు జి. అప్పారావు, ఎస్. చిన్నయ్య తదితరులు కృష్ణాపురం నుండి టెంకబుడ్డి గ్రామం వరకు డబ్ల్యూబియం రోడ్డు నిర్మించాలని కోరారు. అనంతరం జాతీయ డెంగ్యూ దినోత్సవం ఫెక్సీని ఆవిష్కరించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద ఆరోగ్యశాఖాధికారి డా. జమాల్ బాషా, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎల్ . రజని, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, సిపి ఓ ఎస్ ఎన్ ఆర్ కె. పట్నాయక్, ఎస్ ఎం ఐ డి ఇ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీ సెట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన పౌర్ణమి సేవా సంస్థ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక పౌర్ణమి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు . అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని కళ్యాణి నర్సింగ్ హెరీమ్ మేడ పైన గురువారం ర్యాంకు లు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సెంటర్ నందు ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళ్యాణి నర్సింగ్ హెరీమ్ అదినేత, పౌర్ణమి సేవా సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.కె.వి.ఎ నారాయణరావు అభినందించి, మిఠాయిలు తినిపించారు. అనకాపల్లి కి చెందిన బొమ్మన జస్వంత్ కుమార్ 1948 ర్యాంకు సాధించారు. అలాగే చదరం హేమశ్రీ 3457 వ ర్యాంకు, అనకాపల్లి కి చెందిన కె. నీలేష్ మల్లిఖార్జునకు 3655 వ ర్యాంకు, తిమ్మరాజుపేట కి చెందిన డి.వి.వి.ఎస్ హసీనీ 3749 వ ర్యాంకు, మునగపాక మండలం కి చెందిన కె. వెంకట హేమ తేజ 4052 ర్యాంకు, భీశెట్టి ఆశ్రిత 9270 ర్యాంకు డి. అభిరామ్ 9419 వ ర్యాంకు, వై. ప్రణవ్ 9566 వ ర్యాంకు సాధించారు. అలాగే తమ ఉచిత కోచింగ్ సెంటర్ నుంచి 5000 లోపు ర్యాంకు సాధించిన వారు 21 మంది, పది వేల లోపు 46 మంది విద్యార్థులు ర్యాంకు లు సాధించారని డాక్టర్ నారాయణరావు తెలిపారు కాగా ర్యాంకు లుసాధించిన విద్యార్థులను డాక్టర్ నారాయణరావు పౌర్ణమి సేవా సంస్థ సభ్యులు అభినందించారు.

# డెంగ్యూ పై అప్రమత్తంగా ఉండాలి

## అవగాహనతోనే నివారణ సాధ్యం
## ప్రాంతీయ్యు మలేరియా అధికారి డాక్టర్ ఎం.శాంతి ప్రభ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):** డెంగ్యూ వ్యాధి పై అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని ప్రాంతీయ్యు మలేరియా అధికారి, ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.శాంతి ప్రభ పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని జోనల్ మలేరియా అధికారి మరియు ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని డాక్టర్ ఎం.శాంతి ప్రభ ఆధ్వర్యంలో శు క్రవారం డెంగ్యూ పై అవగాహన ర్యాలీ ని స్తానిక జిల్లా మలేరియా ఆఫీసు నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు నిర్వహించారు. డెంగ్యూ అవగాహన కర పత్రాలను ప్రజలకు అందజేస్తూ డెంగ్యూ వ్యాధి పై అవగాహన కల్పించటం జరిగిందన్నారు. అనకాపల్లి పట్టణం ప్రధాన కూడలిలో మానవ హారంగా నిలిచి డెంగ్యూ నివారణపై అనేక నినాదాలు చేయడం జరిగిందన్నారు.జిల్లా మలేరియా అధికారి కె. వరహాలు దొర మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి మానవాళికి చాలా ప్రమాదకరమని చెబుతూ డెంగ్యూ నివారణకై అవగాహన కల్పించారు, 2025 సంత్సరం రాష్ట్రా ప్రభుత్వం నినాదం "మూడు పద్ధతులను పాటించండి %-% డెంగ్యూను జయించండి: పరిశీలించండి %-% శుభ్రం చేయండి %-% మూతలు పెట్టండి" అనే నినాదంతో ప్రజల్లో డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికార్లు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు,ఎ.ఎన్.ఎం.లు, లేబ్ టెక్నీషియన్లు, ఆశ కార్యకర్తలు మరియు వివిధ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిని ప్రతిధ్వనించే కవితాసంకలనం 'పహల్గాం' ఆవిష్కరణ



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):-** విభిన్న సంస్కృతుల మేళవింపుతో కలిసిమెలిసి జీవిస్తున్న భారతీయ జాతీయ సమైక్యతను, మతసామరస్యాన్ని విచ్ఛిన్నం చేయాలనే ప్రయత్నంగా పెహల్గామ్ లో ఉగ్రవాదులు చేసిన దాడిని పరిగణించాలని హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు (16.5.2025) హైదరాబాద్ రవీంద్ర భారతి, మినీ కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ సాహిత్య అకాడమీ, భవాని సాహిత్య వేదిక సంయుక్తంగా నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మూడు పుస్తకాలను ఆవిష్కరించి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. పహల్గాం లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల సంఘటనకు ప్రతిస్పందించి సుమారు 136 మంది రాసిన కవితల సంకలనం 'ప్రహల్గాం' అనీ, దీన్ని డా.వైరాగ్యం ప్రభాకర్ త్వరగా తీసుకొచ్చి భారతీయుల ఆకాంక్షలను ప్రపంచానికి తెలియజేశారని, భారతీయులు కలిసిమెలిసి ఉండే బహుళ సంస్కృతిని విచ్ఛిన్నం చేయాలనే ఉగ్రవాదుల చర్యను కవులు ముక్తకంఠంతో ఖండించారని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు చెప్పారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా భారతీయ సమైక్యతను, సమగ్రతను కాపాడాలనే లక్ష్యంతో కవులంతా కవిత్వం రాసారని ఆయన ప్రశంసించారు. డాక్టర్ గద్వాల సోమన్న రచించిన సప్తతి గేయ సంపుటిని, వైరాగ్యం ప్రభాకర్ గారి సంపాదకత్వంలో వచ్చిన హాస్యవల్లరి కవిత సంకలనాన్ని కూడా ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ రెండు రాష్ట్రాల్లోని కవులు తమ దేశభక్తిని తెలియజేసేలా కవిత్వం రాశారని, దాన్ని పుస్తకంగా తీసుకురావడంలో ఎంతోమంది సహకరించారని పేర్కొన్నారు. శాంతి, సహనం, సమైక్యతల త్రివేణి సంగమంగా కవులు తమ భావాలను పెహల్గామ్ కవితా సంకలనంలో వ్యక్తీకరించారని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం విజిటింగ్ ప్రొఫెసర్ డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్ రాజు గ్రంథ సమీక్షలో పేర్కొన్నారు. చౌడూరి నరసింహారావు హాస్యవల్లరి పుస్తకాన్ని సమీక్షిస్తూ సమకాలీన సమాజానికి కావాల్సిన మంచి హాస్యాన్ని అందించిన పుస్తకంగా వివరించారు. డా. గద్వాల సోమన్న తన సప్తతి 70వ సంపుటి 'సప్తతి'లో బాలలను ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని ఆకాంక్షతో రచించిన గేయాలను ప్రచురించానని దానిలోని కొన్ని గేయాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి డా. నామోజు బాలాచారి, డా. కాచం సత్యనారాయణ, గజివెల్లి సత్యనారాయణ స్వామి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం కవితా సంకలనంలో కవితలు రాసిన కవులను, ఆర్థిక సహకారం అందించిన వారని సత్కరించారు. సభా ప్రారంభానికి ముందు చిరంజీవి వంగరి అపూర్వ, పొర్ల అవంతికల నృత్య ప్రదర్శన ఆహుతులను అందరినీ మెప్పించింది. దేశభక్తిని చాటే కవిత్వాన్నిఅత్యంత వేగంగా, అందంగా పుస్తకంగా తీసుకొచ్చిన డా.వైరాగ్యం ప్రభాకర్ గారిని అందరూ అభినందించారు.

# నక్కపల్లిలో తిరంగా ర్యాలీ

## పాల్గొన్న హెూం మంత్రి వంగలపూడి అనిత

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు శ్రద్ధాంజలి అర్పిస్తూ అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి లో తిరంగా ర్యాలీ నిర్వహించారు.

శుక్రవారం భారీగా నిర్వహించిన ఈ ర్యాలీలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మన సైనికులు వీరోచితంగా పోరాడుతున్నారని అన్నారు.

పిఎం,సీఎం,డిప్యూటి సీఎం ఆదేశాలతో తిరంగా ర్యాలీలు నిర్వహించుకుంటున్నామని చెప్పారు.

పహల్గామ్ లో పర్యాటకులను అతిదారుణంగా కాల్చి చంపారు, అందులో మన తెలుగురువారు కూడా ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఆపరేషన్ సింధూర్ కు ఇద్దరు మహిళలు నాయకత్వం వహించడం గర్వకారణం అన్నారు.

మనం పాకిస్తాన్ పై కయ్యానికి కాలు దువ్వలేదు, పాకిస్తాన్ ప్రజలపై మనం ఎలాంటి దాడులు చేయలేదని తెలిపారు. ఈ పోరాటంలో 23 సంవత్సరాల మురళీ నాయక్ మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. మాజీ సైనికులను హెూం మంత్రి అనిత ఘనంగా సత్కరించారు.

# విజువల్ పోలిసింగ్

## చేపట్టిన ఎస్సై టి . రామకృష్ణ




**తాళ్ళపూడి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి కొల్లి చిన్నబాబు):** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో నాగులమ్మ గుడి సెంటర్ వద్ద ఎస్సై టి రామకృష్ణ ఆధ్వర్యంలో విజువల్ పోలీసింగ్ చేపట్టారు ద్విచక్ర వాహనదారుల లైసెన్స్, బండి రికార్డ్స్, తనిఖీ చేశారు.

# నాబార్డు డిడిఎంగా వి. గౌరీ శంకర్ బాధ్యతలు స్వీకరణ



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** నాబార్డు డిడిఎంగా వి. గౌరీ శంకర్ శు క్రవారం బాధ్యతలు స్వీకరించారు. పాడేరు నాబార్డు డిడి ఎం చక్రధర్ కు తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నాబార్డు డిడి ఎం గా బదిలీ అయ్యింది. ఈయన స్థానంలో హైదరాబాద్ శాఖ నుండి వి. గౌరీ శంకర్ బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. అనంతరం జిల్లా కలెక్టర్ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు.

# బాధిత కుటుంబానికి రూ. 20 లక్షలు అందజేత




**పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన కొంకిపూడి నాగేశ్వరరావు 2023 డిసెంబరు 29 న కందిపూడి చెరువు వద్ద భారీ క్రేన్ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడు. కొంకిపూడి నాగేశ్వరరావుకు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు (మెయిన్) లో సేవింగ్ అకౌంట్ ఉంది. ఈ ఖాతా ద్వారా ఎస్ బి ఐ జనరల్ ఇన్స్యూరెన్స్ లో 1000 రూపాయలు చెల్లించి ప్రమాద భీమా పాలసీ తీసుకున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు మరణించిన నాగేశ్వరావు కుటుంబానికి భీమా సొమ్ము 20,0000 లక్షలు రూపాయలు మంజూరయ్యాయి. ఈ ఇన్స్యూరెన్స్ సొమ్మును శు క్రవారం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో జరిగిన ఒక కార్యక్రమంలో కొంకిపూడి నాగేశ్వరరావు భార్య కొంకిపూడి పద్మావతి (నామినీ) కి 20 లక్షలు రూపాయలు చెక్కును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అనకాపల్లి రీజనల్ మేనేజరు ఎస్ సతీష్ చంద్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ జనరల్ ఇన్స్యూరెన్స్ ఏరియా మేనేజరు జి సురేష్ బాబు, అనకాపల్లి జిల్లా నోడల్ ఆఫీసర్ ఎమ్ మోహన్ రెడ్డి, బ్రాంచి మేనేజరు ఎన్ రాజ్ కుమార్, ప్రమాదవశాత్తు మృతి చెందిన కొంకిపూడి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, అధిక సంఖ్యలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.6 లక్షలు ఆర్థిక సహాయం



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** గంజాయి కేసులో చిత్తూరు జిల్లా జైలులో రిమాండు ఖైదీగా ఉంటూ మృతి చెందిన సరమండ ప్రదీప్ కుమార్ (26) కుటుంబానికి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ . దినేష్ కుమార్ రూ.6 లక్షల ఆర్థిక సహాలయాన్ని శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో అందజేసారు. జి.మాడుగుల మండలం గడుతూరు పంచాయతీ రాళ్లపుట్టు గ్రామానికి చెందిన సరమండ రాధాకృష్ణ కుమారుడు ప్రవీణ్ కుమార్ గంజాయి కేసులో పట్టు బడటంతో చిత్తూరు జిల్లా జైలులో రిమాండు ఖైదీగా ఉంటూ మృతి చెందడం జరిగింది. జాతీయ మానవ హక్కుల సంఘం సిఫారసు మేరకు బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలు ఆర్థిక సహాయాన్నిజిల్లా కలెక్టర్ అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఏజెన్సీలో ఎవరూ గంజాయి జోలికి పోవద్దని చెప్పారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డి ఆర్ ఓ కె. పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

# వంతల నుండి లక్కపాడు కి రోడ్డు మంజూరు



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** అల్లూరి జిల్లా జీ మాడుగుల మండలం , వంతాల పంచాయతీ లోని వంతాల రోడ్డు నుండి లక్కపాడు వరకు7కి మీ పి ఎం జన్మన్ పథకం నుండి మంజూరాయంది,ఈ యొక్క రోడ్డు ను అటవీ శాఖ అనుమతులు కొరకుబుధవారం సర్వే చేసారు .సర్పంచ్గెమ్మెలి పద్మ సూపర్ సర్పంచ్ కొండబాబు,వార్డ్ మెంబర్ చిన్న,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుబ్రమణ్యం,టి ఏ రాజూ గ్రామస్తులు పాల్గొన్నారు..

విశాఖ సమాచారమ్

శనివారం 17-5-2025

## తాలిబన్లతో స్నేహం?

2021లో ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత్.. తాలిబాన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించనప్పటికీ.. ఈ రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయి. అయితే ఈ సంబంధాలు ఇంకా సాధారణ స్థితికి చేరుకోనప్పటికీ తాలిబాన్ పాలనలో ఆఫ్ఘనిస్తాన్ పట్ల భారత్ విధానం మానవతా సహాయం అందించడం, ఆఫ్ఘన్ పౌరుల శ్రేయస్సుపై దృష్టి కేంద్రీకరించింది. సంబంధాలలో సాధారణ స్థితిని తీసుకురావడానికి దౌత్యపరమైన కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన కొన్ని రోజుల తర్వాత, భారత సీనియర్ దౌత్యవేత్త ఆనంద్ ప్రకాష్ కాబూల్‌ను సందర్శించారు. ఆ సమయంలో సరిహద్దు ఉగ్రవాద సంబంధాలపై న్యూఢిల్లీ, ఇస్లామాబాద్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ పర్యటన సందర్భంగా ప్రకాష్ – ముత్తాకితో సమావేశం నిర్వహించారు.


భారత్ సీనియర్ దౌత్యవేత్తల సందర్శనలలో భాగంగా జేపీ సింగ్ గత రెండేళ్లలో రెండుసార్లు ఆఫ్ఘనిస్తాన్‌ను సందర్శించారు. మార్చిలో తాత్కాలిక విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకిని కలవడానికి, నవంబర్‌లో తాత్కాలిక రక్షణ మంత్రి మహ్మద్ యాకుబ్ ముజాహిద్‌ను కలవడానికి.. ఇలా రెండు సమావేశాలు కాబూల్‌లో జరిగాయి. ఆఫ్ఘనిస్తాన్‌లో జరిగిన సమావేశాలతో పాటు, ఈ ఏడాది జనవరిలో దుబాయ్‌లో ఉన్నత స్థాయి సమావేశం కూడా జరిగింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, భారత ప్రతినిధి బృందంతో కలిసి తాలిబాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకి, ఆఫ్ఘన్ ప్రతినిధి బృందాన్ని కలిశారు. ఇద్దరు నాయకులు చాబహార్ నౌకాశ్రయంతో సహా పలు అంశాలపై విస్తృత ద్వైపాక్షిక చర్చలు జరిపారు. దుబాయ్‌లో జరిగిన ఈ సమావేశం.. మానవతా సహాయం, అభివృద్ధి సహాయం, వాణిజ్యం, వాణిజ్యం, క్రీడలు, సాంస్కృతిక సంబంధాలు, ప్రాంతీయ భద్రత, జాతీయ ప్రయోజనాల ప్రాజెక్టులపై సహకారాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జరిగింది. మరోవైపు అఫ్గాన్‌లో కూడా అల్‌ఖైదా, ఐసిస్, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ వంటి ఉగ్రముఠాలను పెంచి పోషిస్తుంది. ఈ విషయంలో భారత్‌లో కొంత ఆందోళన ఉంది. ఈ నేపథ్యంలో తాలిబన్ మంత్రితో జైశంకర్ తాజాగా చర్చలు జరపడం ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారత్ విదేశాంగ మంత్రి ఎస. జైశంకర్ తాలిబన్ల తాత్కాలిక విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకితో అధికారికంగా ఫోన్ కాల్ మాట్లాడారు. జమ్మూ కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్ర దాడిలో 26 మంది పర్యాటకులను చంపడంపై యావత్ ప్రపంచం స్పందించింది. దీనిలో భాగంగా ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ ప్రభుత్వం కూడా ఈ దాడిని ఖండించడాన్ని మంత్రి జైశంకర్ స్వాగతించారు. ఈ విషయాన్ని మంత్రి జైశంకర్ స్వయంగా తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడిరచారు. తాలిబన్‌తో తొలిసారి మంత్రిత్వ స్థాయి చర్చలు జరపడం గమనార్హం. తాలిబన్ ప్రభుత్వంలో ఫోన్ సంభాషణ తర్వాత జైశంకర్.. తాత్కాలిక ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి మౌలవి అమీర్ ఖాన్ ముత్తాకీతో మంచి సంభాషణ జరిగింది. పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఆయన ఖండిరచడం హర్షణీయం. ఆఫ్ఘన్ ప్రజలతో భారత్ సాంప్రదాయ స్నేహాన్ని కొనసాగిస్తాం. వారి అభివృద్ధి అవసరాలకు సహకారాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అంశాలపై చర్చించామని' ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు.

జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన సంఘటనలతో తాలిబన్లను ముడిపెడుతున్నారని ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేసింది. అయితే దీన్ని కాబూల్ ఖండిరచింది. తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని వెల్లడిరచింది. ఇలాంటి తప్పుడు, నిరాధారమైన ప్రచారాల ద్వారా భారత్ – ఆఫ్ఘనిస్తాన్ మధ్య అపనమ్మకాన్ని సృష్టించడానికి పాక్ చేసిన ప్రయత్నాలను ఆఫ్ఘన్ తిరస్కరించడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. తాలిబన్ కమ్యూనికేషన్ డైరెక్టర్ హాఫీజ్ జియా అహ్మద్ కూడా వీరి ఫోన్ కాల్ అనంతరం ఎక్స్‌లో వరుస పోస్టులు పెట్టారు.. వైద్య సహాయం కోరే ఆఫ్ఘన్ ప్రజలకు మరిన్ని వీసాలు అందించాలని ఈ ఫోన్ కాల్‌లో జైశంకర్‌ను ముత్తాకి కోరారు. ద్వైపాక్షిక వాణిజ్యం, భారత జైళ్లలో ఉన్న ఆఫ్ఘన్ ఖైదీలను విడుదల చేయడం, తిరిగి ఇవ్వడం, ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు అభివృద్ధి గురించి కూడా చర్చించినట్లు ఆయన ప్రస్తావించారు. ఈ మేరకు తాలిబన్ అధికారి కూడా పాష్టో భాషలో ఎక్స్‌లో వరుస పోస్ట్‌లను పంచుకున్నారు.

# సాయం వెనక వ్యూహమేంటి?

‘ఆపరేషన్ సిందూర్’ మొదలైన తెల్లారే... ఈ నెల ఎనిమిదో తేదీన అమెరికా వైమానిక దళ అధికారుల బృందమొకటి బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో దిగింది. మన పొరుగునున్న మయన్మార్‌లోని రాఖైన్ ప్రాంతంలో అగ్రరాజ్య సైనిక కార్యకలాపాలు పెరగబోతున్నాయనేందుకు దీన్ని సంకేతంగా భావిస్తున్నారు. అసలు అక్కడ ఏం జరుగుతోంది? భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉంటుంది?

ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ తన ఘనతేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకొంటున్నారు. కానీ, అదే సమయంలో బంగ్లా–మయన్మార్ మధ్య అగ్రరాజ్యం కొత్త చిచ్చు రగల్చనుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రాఖైన్ ప్రాంతంలో తలదాచుకుంటున్న రోహింగ్యాలకు మానవతా సాయం అందించే మిషతో అమెరికా బంగ్లాలో అడుగుమోపనుంది. అక్కడి తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్‌కు అగ్రరాజ్య అండదండలు ఉన్నాయనేది జగమెరిగిన సత్యం.



**ఐరాస పేరుమీద...**

ఈ ఏడాది మార్చిలో బంగ్లాదేశ్‌ను సందర్శించిన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ అక్కడి కాక్స్ బజార్‌లోని రోహింగ్యా శరణార్థి శిబిరాలను సందర్శించారు. మయన్మార్‌లోని రాఖైన్ స్టేట్ నుంచి తరిమేయడంతో వీరంతా బంగ్లాకు తరలివచ్చారు. శరణార్థుల దుస్థితిపై ఈ ఏడాది సెప్టెంబరులో ఐరాస సర్వ ప్రతినిధి సభ చర్చించనుంది. ఆ లోగా రోహింగ్యాల కోసం బంగ్లా నుంచి రాఖైన్ స్టేట్ వరకు మానవతా సహాయ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని గుటెరెస్ ప్రతిపాదించారు. ఆ వంకతోనే అమెరికా వైమానిక, సైనిక దళాధికారులు బంగ్లా వచ్చి కారిడార్ కోసం సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే, ఈ కారిడార్ గురించి యూనస్ సర్కారు ప్రజలతోగానీ, రాజకీయ పార్టీలతోగానీ ముందుగా సంప్రదించకపోవడాన్ని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్‌పీ) తాత్కాలిక అధ్యక్షుడు తారిక్ రహమాన్ బహిరంగంగా తప్పుపట్టారు. బంగ్లా స్వాతంత్ర్యం, సార్వభౌమత్వాలను యూనస్ సర్కారు పణంగా పెడుతోందని విమర్శించారు. “బంగాళాఖాతంలోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని నేను కనుక అమెరికాకు అప్పగించి ఉంటే... ఇప్పటికీ అధికారంలో కొనసాగుతూ ఉండేదాన్ని” అంటూ పదవీచ్యుతురాలైన ప్రధానమంత్రి షేక్ హసీనా చెప్పడాన్ని ఇక్కడ గమనించాలి. మయన్మార్‌లోని రాఖైన్ స్టేట్‌ను ఆనుకుని ఉండే కాక్స్ బజార్ ప్రాంతానికి కేవలం తొమ్మిది కిలోమీటర్ల దూరంలోనే సెయింట్ మార్టిన్ ద్వీపం ఉంది. అక్కడ సైనిక, నౌకా స్థావరాన్ని ఏర్పాటుచేస్తే మలక్కా జలసంధి గుండా చైనా నౌకలపై నిఘా వేసి, యుద్ధ సమయాల్లో వాటి రాకపోకలను అడ్డుకోవచ్చన్నది అమెరికా వ్యూహం. ఇది చైనాకూ, దాని మద్దతుతో మయన్మార్‌లో అధికారంలో కొనసాగుతున్న సైనిక ప్రభుత్వానికీ బొత్తిగా గిట్టని వ్యవహారం.

**భారత్, చైనాలకు కీలకం...**

మయన్మార్ సైనిక ప్రభుత్వంపై పోరాడుతున్న ‘అరకాన్ ఆర్మీ’ రాఖైన్ స్టేట్‌లోని మొత్తం 17 పట్టణాల్లో 13 చోట్ల ఆధిపత్యం సాధించింది. యావత్ గ్రామీణ ప్రాంతం ఇప్పుడు దాని ఆధీనంలోనే ఉంది. బంగ్లాదేశ్ వెంబడి 271 కిలోమీటర్ల సరిహద్దు భూభాగమూ అరకాన్ ఆర్మీ చేతుల్లోకే వెళ్లిపోయింది. రాఖైన్ స్టేట్ రాజధాని సిట్వేతో పాటు క్యాక్‌ఫ్యూ మాత్రమే ఇప్పుడు మయన్మార్ సైనిక ప్రభుత్వం చేతిలో ఉన్నాయి. ఈ రెండు రేవు పట్టణాలూ భారత్, చైనాలకు చాలా కీలకమైనవి. సిట్వే రేవు నుంచి మణిపుర్ వరకు కాలడాన్ బహువిధ రవాణా ప్రాజెక్టును దిల్లీ చేపట్టింది. డ్రాగన్ క్యాక్‌ఫ్యూ రేవు నుంచి యునాన్ రాష్ట్రం వరకు చైనా–మయన్మార్ ఆర్థిక నడవా(సిమెక్) ప్రాజెక్టు నిర్మిస్తోంది. క్యాక్‌ఫ్యూ ప్రత్యేక ఆర్థిక మండలాన్ని ఏర్పరచి అక్కడ డీప్‌సీ రేవునూ, ఆయిల్, గ్యాస్ పైపులైన్లనూ నిర్మిస్తోంది. తమ ప్రాజెక్టులు సజావుగా సాగడం కోసం భారత్, చైనాలు మయన్మార్ సైనిక ప్రభుత్వంతో సత్సంబంధాలు నెరపుతున్నాయి. అది రాఖైన్ స్టేట్‌లోని అరకాన్ ఆర్మీకి కంటగింపుగా మారింది. దీన్ని అమెరికా వాటంగా తీసుకుంటోంది. ఈ పరిణామం భారత్, చైనాలకు తలనొప్పులు తెచ్చిపెట్టవచ్చు.

**ఆయువుపట్టు మీద దెబ్బ**

చైనాకు సిమెక్ కారిడార్ చాలా కీలకమైనది. డ్రాగన్ చమురు దిగుమతుల్లో 80శాతం మలయా ద్వీపకల్పం, ఇండోనేసియాల మధ్యనున్న ఇరుకైన మలక్కా జలసంధి గుండానే జరుగుతున్నాయి. దీన్ని ఎవరైనా అడ్డుకున్నా, ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకోవడానికే చైనా క్యాక్‌ఫ్యూ రేవు నుంచి తమ యునాన్ రాష్ట్రం వరకు చమురు, గ్యాస్ పైపులైన్లను నిర్మిస్తోంది. దక్షిణ చైనా సముద్రం, హిందూ మహాసముద్రాలను కలిపే మలక్కా జలసంధిని అమెరికా దిగ్బంధించినా యునాన్–క్యాక్‌ఫ్యూ సిమెక్ కారిడార్ ద్వారా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పరచుకోవచ్చని డ్రాగన్ భావిస్తోంది. ఇక్కడ ‘సిపెక్’ గురించీ ప్రస్తావించాలి. చైనా నుంచి పాక్ బలూచిస్థాన్‌లోని గ్వాదర్ వరకు సాగే చైనా–పాకిస్థాన్ ఆర్థిక నడవా(సిపెక్) అది. చైనా నౌకలు పర్షియన్ సింధు శాఖ ద్వారా పయనిస్తూ ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తాయి. ఆ సింధుశాఖ మార్గాన్ని కాపాడుకోవడానికి సిపెక్‌లో భాగంగా గ్వాదర్ రేవు నిర్మిస్తున్నారు.

సిమెక్, సిపెక్‌లను దిగ్బంధించడమంటే చైనా ఆయువుపట్టు మీద దెబ్బ కొట్టడమే అవుతుంది. ఇప్పటికే బలూచిస్థాన్‌లో సిపెక్ ప్రాజెక్టులపై దాడులు జరుగుతున్నాయి. రేపు అరకాన్ ఆర్మీ సిమెక్ మీద దాడి చేయదనే భరోసా ఏమీ లేదు. ఇదంతా చూస్తుంటే ఐరాస సూచనపై బంగ్లా నుంచి ఏర్పాటుచేసే మానవతా సహాయ కారిడార్ గుండా అరకాన్ ఆర్మీకి ఆయుధ, ఆర్థిక సాయం అందించి సిమెక్‌ను దెబ్బకొట్టాలన్నదే అమెరికా వ్యూహం కావచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు. అదే నిజమైతే, ఈ కారిడార్ పరిస్థితి కూడా గాజా, అఫ్గానిస్థాన్‌ల మాదిరిగా తయారవుతుంది. దీన్ని నిరోధించడానికి చైనీస్ యునాన్ రాష్ట్ర గవర్నర్ బంగ్లాదేశ్ వచ్చి మంతనాలు జరిపారు. భారత్ కూడా అరకాన్ ఆర్మీని దగ్గర చేసుకోవాలని యోచిస్తోంది. మొత్తం మీద ఉపఖండంలో, మయన్మార్‌లో ప్రధాన రాజ్యాల ఆధిపత్య క్రీడ అంతకంతకు ముదురుతోంది. భారత్ అప్రమత్తంగా ఉండక తప్పదు మరి!

# అంతర్వాహిని సరస్వతీ నది



పుష్కరాలు ప్రారంభం..కాళేశ్వరంలో సరస్వతి జాడ

భారతదేశం ఎన్నో పవిత్ర నదులకు పుట్టిల్లు. పంచభూతాల్లో ఒకటైన నీటిని మన దేశంలో పరమ పవిత్రంగా భావిస్తాం. అందుకే ఆ నీరు ప్రవహించే నదులను కూడా పూజిస్తాం.. వాటిల్లో స్నానాలు చేస్తే పాపాలు తొలగిపోతాయని.. సమస్యలు తీరుతాయని నమ్ముతాం. మన దేశంలో చాలా నదులకు పురాణాల్లో అత్యంత ప్రాముఖ్యత ఉంది. వాటిల్లో ఒకటి సరస్వతి నది. రుగ్వేదంలో దీని గురించి ప్రస్తావన ఉంది. సరస్వతి నది గురించి రుగ్వేదంలో “అంబితమే, నదీతమే, దేవీతమే” (ఉత్తమ తల్లి, ఉత్తమ నది, ఉత్తమ దేవత)గా కీర్తించారు. సరస్వతి నది ఒకప్పుడు భారతదేశంలోని వాయవ్య ప్రాంతంలో ప్రవహించిందని చెబుతారు.ప్రస్తుతం అంతర్వాహినిగా మారింది.

**సరస్వతీ నది జన్మస్థలం శివాలిక్ పర్వతాలు**

సరస్వతీ నది హిమాలయాల నుంచి ప్రారంభమై భారతదేశంలోని అనేక రాష్ట్రాల గుండా ప్రవహించి.. చివరకు అరేబియా సముద్రంలో కలుస్తుందని పురాతన గ్రంథాలు, భూగర్భ శాస్త్రవేత్తల అధ్యయనాలు సూచిస్తున్నాయి. రుగ్వేదంలో సరస్వతి నది యమునా, సట్లెజ్ నదుల మధ్య ప్రవహించినట్లు పేర్కొనబడింది. దీని ఆధారంగా.. సరస్వతీ నదిని ఆధునిక కాలంలో గగ్గర్–హక్రా నది వ్యవస్థగా గుర్తించారు. ఈ నది హిమాచల్ ప్రదేశ్‌లోని శివాలిక్ కొండల నుంచి ప్రారంభమై, పంజాబ్, హర్యానా, రాజస్తాన్ రాష్ట్రాల గుండా ప్రవహించి,.. గుజరాత్‌లోని రణ్ ఆఫ్ కచ్ వద్ద సముద్రంలో కలిసినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ నది మనకు కనిపిస్తుందా అంటే లేదు. సుమారు 4000–5000 సంవత్సరాల క్రితం చోటు చేసుకున్న భౌగోళిక, వాతావరణ మార్పుల వల్ల ఈ నది ఎడారిలో.. తన ఆనవాళ్లను వదిలి అదృశ్యమైందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

ప్రస్తుతం, సరస్వతీ నది భూగర్భంలో ప్రవహిస్తుందని, కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఉపరితలంపై కనిపిస్తుందని నమ్మకం. ఉత్తరాఖండ్‌లోని మన గ్రామం (మానా విలేజ్) సమీపంలో, బదరీనాథ్ వద్ద అలకనంద నదితో కలిసే సరస్వతీ నదిని ఒక ఉపనదిగా గుర్తిస్తారు. దీని ప్రకారం.. సరస్వతీ నది హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్తాన్, గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో చారిత్రక సంబంధం కలిగి ఉంది.

సరస్వతీ నది ఆరంభం గురించి ప్రధానంగా రెండు అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. వీటిల్లో ఒకటి పురాతనమైనది కాగా.. మరోకటి శాస్త్రీయమైనది. ఇక పురాణాల ప్రకారం చూసుకుంటే.. సరస్వతీ నది బ్రహ్మదేవుని కమండలం నుంచి ఉద్భవించి, హిమాలయాల్లోని ప్లక్ష వృక్షం వద్ద ప్రారంభమైందని చెబుతారు. అలానే శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం చూసుకుంటే.. సరస్వతి నది హిమాచల్ ప్రదేశ్‌లోని శివాలిక్ కొండల్లోని హర్–కీ–దూన్ హిమానీనదం (గ్లేసియర్) నుంచి ఉద్భవించిందని కొన్ని కొందరు చెబుతుండగా.. గర్వాల్ ప్రాంతంలోని బందర్‌పూంచ్ మాసిఫ్ వద్ద ప్రారంభమైందని మరొక అభిప్రాయం ఉంది.

ఈ నది సట్లెజ్, యమునా నదులతో సంబంధం కలిగి ఉండేదని, తర్వాత భూకంపాల వల్ల దాని మార్గం మారిపోయిందని భూగర్భ శాస్త్రవేత్తలు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని మన గ్రామంలో సరస్వతీ నది ఉపరితలంపై కనిపించి, అలకనందలో కలుస్తుంది. కనుక మానా గ్రామం సరస్వతి నది ఆధునిక ఆరంభ స్థానంగా పరిగణిస్తున్నారు.

**హరప్పా నాగరికతకు జీవనాధారం**

సరస్వతీ నది ఒకప్పుడు హరప్పా నాగరికతకు జీవనాధారంగా ఉండేదని ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనాలు సూచిస్తున్నాయి. నాటి ప్రజలు ఈ నదిని జ్ఞాన దేవతగా పూజించారు. సరస్వతి నది పుష్కరాలు భక్తులకు ఆధ్యాత్మిక శుద్ధిని, మోక్షాన్ని అందిస్తాయని నమ్మకం. పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలి వచ్చి ఈ నదిలో పవిత్ర స్నానం ఆచరిస్తారు.

మిగతా నదుల మాదిరే 12 సంవత్సరాలకు ఒకసారి సరస్వతీ నది పుష్కరాలు వస్తాయి. ఇది బృహస్పతి (గురు గ్రహం) మిథున రాశిలోకి ప్రవేశించినప్పుడు జరుగుతుంది. ఈ సారి 2025, మే 15 నుంచి మే 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు జరగనున్నాయి.


నదీస్నానాలు, కోనేటి స్నానాలు, సముద్ర స్నానాలు, మంగళ స్నానాలు హిందువుల సాంప్రదాయం. అలాగే తీర్థయాత్రలు, పుణ్యక్షేత్రాల దర్శనం కూడా నీటితో ముడిపడి ఉంది. నదీ స్నానాలలో పుష్కర స్నానం పుణ్యప్రదమని పురాణాల ద్వారా తెలుస్తోంది. జీవరాశులకు నీటి ఆవస్యకత. ప్రాముఖ్యతను పుష్కరాలు గుర్తు చేస్తాయి.

ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు 12 రోజులపాటు సరస్వతీనది పుష్కరాలు వైభవంగి జరుగనున్నాయి . ఈ సమయంలో సరస్వతి నదితీరంలో పితృదేవతలకు పిండ ప్రదానం చేస్తారు. ఏ నదిలో పుష్కరాలు జరుగుతున్నాయో ఆ నదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తే పాపాల నుంచి విముక్తి కలుగుతుందని సరస్వతి నది పుష్కరాలకు సిద్ధమవుతుంది. తెలంగాణలోని కాళేశ్వరంలో సరస్వతినదిలో పవిత్ర స్నానాలు చేసేందుకు భక్తులు సిద్దమవుతున్నారు.

తెలంగాణలోని కాళేశ్వరంలో గోదావరి – ప్రాణహితలతో పాటుగా సరస్వతి కూడా అంతర్వాహినిగా ప్రవహిస్తోందని నమ్మకం అందువల్ల కాళేశ్వరంలో పుష్కరాల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

– యమ్వీఆర్

## మామ గారి ఉత్తరం!






“మీ నాన్న ఉత్తరం రాశాడు” అని భార్యతో చెప్పి ఎర్రబడ్డ ముఖంతో బుసలు కొడుతూ గట్టిపడుతున్న ఉప్మాలోని గరిటెను కసికసిగా తిప్పుతున్నాడు మన్మథరావు.

“సెలవులకి ఊరికి రమ్మన్నాడా?”.. అని సంతోషంతో ఎగిరి గంతేస్తూ అడిగింది భార్య.

“అవును” అంటూ భార్య చేతికి ఉత్తరం అందించి పళ్ళు కొరికాడు.

ప్రియమైన అల్లుడూ! ...

టీచరు ఉద్యోగం చేసే అల్లుడు దొరికినందుకు నేను గర్వపడుతుంటాను

వేసవి సెలవులొస్తే చాలు నా మనసుకు నువ్వే గుర్తొస్తుంటావు. ఈ సారి కూడా మన తోటలో కాసిన మామిడికాయలు ఒక బస్తా, పెరట్లో కాసిన చింతకాయలు ఒక బస్తా, కొండ ఉసిరికాయలు అరబస్తా మన ఊరివాళ్ళచేత మీ ఇంటికి పంపిస్తున్నాను.

మీ అత్తయ్యకు ఆవకాయ అంటే ఆరో ప్రాణమని నీకు తెలుసు. చింతకాయ పేరు వింటేనే నా ఒక్కగానొక్క కూతురు.అదే నీ భార్య ఆనందంతో ఎంతగా గంతులేస్తుందో నాకు తెలుసు.

ఇకపోతే నీకూ నాకూ...ఈ వేసవిలో ఎండదెబ్బ తగలకుండా ఉండాలంటే ఉసిరికాయ ఎంతో అవసరం అని ఎంతమందికి తెలుసు?ఓ ముప్పావు బస్తా మామిడికాయలు శుభ్రంగా కడిగి పొడిగుడ్డతో తుడిచి ఆరబెట్టి పెద్దపెద్ద ముక్కలు తరిగి జిబజిబలాడే నూనెలో తేలియాడేటట్లుగా ఆవకాయ పెట్టు. మిగిలిన పావు బస్తా కాయలతో ముక్కల పచ్చడి పెడతావో తొక్కు పచ్చడి పెడతావో అది నీ ఇష్టం.

అలాగే చింతకాయల్ని కూడా శుభ్రంగా కడిగి ఆరబెట్టుకో. ఆరిన తర్వాత చెక్క రోకలితో నాలుగు దెబ్బలేసి చెదురుమెదురుగా దంచి ఉప్పు పసుపు వేసి ఊరబెట్టు.

ఇక మిగిలింది ఉసిరికాయలు.

సగం ఉసిరికాయల్ని సన్నగా కత్తిగాటు వేసి తేనేలో నానబెట్టు. మిగిలిన సగం కాయల్ని ముక్కలు ముక్కలుగా దంచి ఉప్పు పసుపు వేసి తొక్కిపెట్టు. తేనెలో ఊరిన ఉసిరికాయల్ని ప్రతిరోజూ ఉదయాన్నే నీ భార్యా నా భార్యా నీ పిల్లలూ ఎంతో ఇష్టంగా తింటారు.

తొక్కలో తొక్కు పచ్చడిని నువ్వూ నేను ప్రతిరోజూ చద్దన్నంలో అద్దుకుని తిందాము.

కాబట్టి సెలవుల్లో నువ్వు మరే ఇతర పనులు పెట్టుకోకుండా ఈ మూడు పనులకే నీ విలువైన సమయాన్ని కేటాయించు.

ఇవన్నీ పెట్టిన తర్వాత అమ్మాయినీ, పిల్లల్నీ తీసుకుని పచ్చడి జాడీలను భద్రంగా మోసుకొని మన ఊరికి బయలుదేరు.

ప్రతిసారీ నువ్వు ఇక్కడికి వచ్చినప్పట్నించీ ఏం తోచట్లేదు అంటుంటావు కదా. ఈసారి నీకు ఆ బెంగ అక్కర్లేదు. నువ్వు ఇక్కడ ఉన్నన్ని రోజులూ సగ్గుబియ్యం వడియాలు, గుమ్మడి వడియాలు,

తడి అప్పడాలు ఎలా పెట్టాలో నేను నీకు నేర్పిస్తాను. ఆ?...అన్నట్టు చెప్పడం మరిచాను.

వచ్చేటప్పుడు పెద్ద ప్లాస్టిక్ షీట్లు నాలుగు తెచ్చుకో.

వడియాలను ప్లాస్టిక్ షీట్ల మీద పెట్టినట్లయితే త్వరగా ఎండిపోయి నీళ్ళు చల్లకుండానే చటుక్కున ఊడి గబుక్కున చేతికొస్తాయి.

అలా అలవోకగా వడియాలు వొలవడం ఎంత సరదాగా ఉంటుందో నువ్వే చూద్దువు గానీ. నేను చెప్పిన మెళకువలన్నీ జాగ్రత్తగా మనసులో పెట్టుకో.

నీ రాక కోసం మీ అత్తయ్య వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తూ ఉంది. ఈ మధ్య ఇక్కడ మా ఇంటి చుట్టుపక్కల ఆడవాళ్ళు కూడా నువ్వెప్పుడొస్తావని అడుగుతున్నారట.

ఊరు కాని ఊర్లో నీ కోసం కలవరించే ఇంతమంది అభిమానం నువ్వు సంపాదించుకున్నందుకు నాకు చాలా గర్వంగా ఉంది.

ఇక ఉంటాను

**(ఎవరు రాసారో తెలీదు.. వాట్సాప్ నుంచి స్వీకరణ)**

## పట్టుదలకు మారు పేరు




ఈయన శాస్త్రవేత్తా కాదు. ఇంజనీరు అంతకన్నా కాదు. పట్టుదల ఉన్న వ్యక్తి. వదులుకోని మనస్సు.

1930లలో, రిఫ్రిజిరేటెడ్ రవాణా అసాధ్యమని చాలా మంది అనుకున్నప్పుడు ఒక వ్యక్తి నిశ్శబ్దంగా నియమాలను తిరిగి రాసాడు. ప్రయోగశాల నుండి కాదు, తన గ్యారేజ్ నుండి.

ఆయన పేరే

ఫ్రెడరిక్ మెకిన్లీ జోన్స్!

ఈయన 1893లో జన్మించారు. 9 సంవత్సరాల వయసులో అనాథగా మిగిలారు. చదువు 8వ తరగతి వరకే. తన యవ్వనాన్ని రేడియోలు, ఇంజిన్లు మరమ్మతు చేస్తూ గడిపారు.

కానీ 1938లో, ఓ మలుపు. ట్రక్కుల కోసం మొదటి ఆటోమేటిక్ రిఫ్రిజిరేషన్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు.

ఇది ఆహారాన్ని చల్లగా ఉంచడమే కాదు. ఇది వ్యవసాయం, ఔషధం, కిరాణా దుకాణాలను మార్చింది.

ఇది పాడైపోయే వస్తువుల క్రాస్–కంట్రీ రవాణాను సాధ్యం చేసింది. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు, అతని ఆవిష్కరణ జీవనాధారంగా మారింది. రేషన్లు, వైద్య సామాగ్రిని సంరక్షించడం, సైనికులను ఇంటి నుండి దూరంగా కాపాడడం....

ఆయన కంపెనీ, థర్మో కింగ్, ప్రపంచ శక్తిగా మారింది.

ఆయన 60కి పైగా పేటెంట్లను కలిగి ఉన్నారు. ప్రపంచ ఆహార లాజిస్టిక్స్‌ను శాశ్వతంగా మార్చారు.

అయినప్పటికీ, చాలా మందికి అతని పేరు తెలియదు. ఆయనకు బిరుదులు లేవు.

డిగ్రీలు లేవు.

కేవలం ప్రతిభ, పట్టుదల, మంచి ఉద్దేశ్యం... ఇవే ఆయనను ముందుకు నడిపించాయి.

– యామిజాల జగదీశ్

## మరుగున పడుతున్న కొన్ని తెలుగు సామెతలు

36. ఆవులింతకు అన్న ఉన్నాడు కాని తుమ్ముకు తమ్ముడు లేడంట
37. ఆవు చేనులో మేస్తే దూడ గట్టున మేస్తుందా?
38. అబద్ధము ఆడినా అతికినట్లు ఉండాలి
39. అడగందే అమ్మైనా అన్నము పెట్టదు
40. అడ్డాల నాడు బిడ్డలు కాని గడ్డాల నాడు కాదు
41. ఏ ఎండకు ఆ గొడుగు
42. అగ్నికి వాయువు తోడైనట్లు
43. ఐశ్వర్యమొస్తే అర్ధరాత్రి గొడుగు పట్టమంటాడు
44. అందని మామిడిపండ్లకు అర్రులు చాచుట
45. అందితే జుట్టు అందక పోతే కాళ్ళు
46. అంగట్లో అన్నీ ఉన్నా, అల్లుడి నోట్లో శని ఉన్నట్లు

## పంచాంగం

శనివారం 17-5-2025

శ్రీ విశ్వావసు నామ సంవత్సరము

ఉత్తరాణాయణం, వసంత రుతువు

వైశాఖ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. పంచమి పూర్తి |
| నక్షత్రం | : పూర్వాషాఢ సా. 5.44 |
| వర్జ్యం | : రా. 2.07 ల 3.48 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు ‘విశాఖ సమాచారమ్’ దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**

**vspnews4@gmail.com**

**వాట్సాప్ నంబర్ : 9100986585.**

2nd pages111.qxd 5/16/2025 7:51 PM Page 5



# పిడుగు పడి మూగ జీవాల మృతి

## రైతుల్లో పరామర్శించిన శాసనసభ్యులు రాజు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** రావికమతం మండలంలో గురువారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన వర్షానికి పిడుగు పడి సుమారు 15 మేకలు,గొర్రెలు మూగజీవాలు మృతి చెందాయి. మండల కేంద్రం శెట్టి వారి కల్లాల వద్ద మేత కొరకు మరుపాక, అగ్రహారం గ్రామాలకు చెందిన యాదవులు గొర్రెలను, మేకలను, మేతకు తోలుకు వెళ్లడం జరిగింది. అయితే ప్రమాదవశాత్తు జరిగిన పిడుగు పాటుతో అక్కడకక్కడే మృతి చెందాయి. మరుపాక గ్రామానికి చెందిన సీర సాంబడు, నమ్మి వెంకటస్వామి, సిరా రమణ, దేవర అప్పలనాయుడు, అలాగే కే బి పీ అగ్రహారం గ్రామానికి చెందిన దేవర అప్పారావు లకు చెందిన సుమారు 15 మేకల, గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెలు మేకలపైనే తమ జీవనం సాగిస్తున్న తమకు ఒక్కసారిగా ఇటువంటి ప్రమాదం వాటిల్లడంతో తమ కుటుంబాలు వీధిన పడ్డాయని పలువురు బాధితులు లబోదిబో మంటున్నారు. గొర్రెలు, మేకలు రోజుకు ఎన్ని అడుగులు వేస్తాయో, వాటితోపాటు తాము కూడా అన్ని అడుగులు వేసి కష్టపడి పెంచుకుంటున్న ఆస్తి ఒక్కసారిగా బూడిద పాలు కావడంతో తమ కుటుంబాలు వీధిన పడ్డాయని బాధిత రైతులు వాపోతున్నారు.సుమారు 3 లక్షలకు పైగా ఆస్తిన నష్టం వాటిలినట్లు పలువురు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు. అలాగే చోడవరం శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చోడవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ




**చోడవరం, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,చోడవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి విస్తృత తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, కేసుల విచారణ పురోగతి, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షించారు.

స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్‌హెచ్‌ఓ పి.అప్పలరాజు, ఎస్సైలు బి.జోగారావు, బి.నాగ కార్తీక్‌లతో సమావేశమై ఆయన పలు కీలక సూచనలు చేశారు. ప్రజలతో మరింత సమగ్ర సంబంధం ఏర్పరచుకోవాలని, పోలీసు సేవలు పారదర్శకంగా మరియు వేగవంతంగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణను వేగవంతం చేయాలని, స్టేషన్ నిర్వహణలో ప్రమాణాల మేరకు క్రమబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాత్రి గస్తీ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు మీద ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. చెడు నడత గలవారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. బాధితులతో సానుభూతితో ప్రవర్తించాలని, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచే విధంగా ప్రవర్తించాలనీ, ప్రతి పోలీస్ సిబ్బంది నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేయాలనీ జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ఈ తనిఖీ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ పి.అప్పలరాజు, ఎస్సైలు బి.జోగారావు, బి.నాగ కార్తీక్ సహా స్టేషన్ సిబ్బంది ఎస్పీ వెంట ఉన్నారు.

# రాష్ట్రస్థాయి ఉషూ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పతకాలు




**చోడవరం, (విశాఖ సమాచారమ్):-** ఈ నెల 12 నుండి 14 వ తారీకు వరకు కర్నూల్ లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ ఉషు చాంపియన్ని పోటీల్లో చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీలో ఉచిత శిక్షణ పొందుతున్న క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించడం జరిగిందనీ వారు తెలిపారు.

విజేతలు: జూనియర్ విభాగంలో 45 కేజీల క్యాటగిరి తేజ స్వరూప్ బంగారు పతకం సాధించగా, విమెన్స్ సీనియర్ విభాగములో 60 కేజీల కేటగిరిలో లావణ్య రజత పతకం, 65 కేజీల కేటగిరిలో సాయి లక్ష్మి కంచు పతకం సాధించి త్వరలో రాజస్థాన్ జైపూర్ లో జరగబోయే నేషనల్ పోటీల్లో పాల్గొంటారని గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ తెలియజేశారు. పతకాలు సాధించిన విజేతలను రాష్ట్ర ఉషు అసోసియేషన్ సెక్రటరీ నరసింహారావు , ఆంధ్ర ప్రదేశ్ ఉషు అసోసియేషన్ ఫౌండర్ మోహన ముత్యాలరావు , ట్రెజరీ వెంకటేష్,కోచ్ రమ్య,చోడవరం ప్రజలు అభినందించారు.

# మోదకొండమ్మ జాతర సమిష్టిగా విజయవంతం చేయాలి

## సమీక్ష సమావేశంలో బండారు సత్యనారాయణమూర్తి ఉన్నత అధికారులకు సూచనలు



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** జూన్ మూడవ తేదీన జరగనున్న మాడుగుల మోద కొండమ్మ జాతరపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. మాడుగుల కేంద్రం పంచాయితీ రాజ్ అతిథి గృహంలో మండలం ఉన్నతాధికారులు మరియు స్థానిక నాయకులు పెద్దలు తో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి జాతరను సమిష్టిగా విజయవంతం చేయాలని సమీక్ష ద్వారా కోరారు. పండుగ విజయవంతం కావడానికి తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సూచనలు అందించారు. అనేక దూర ప్రాంతాల నుండి మోద కొండమ్మ అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు కాబట్టి గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. అలాగే వేసవి తాపం అధికంగా ఉండటం వలన వైద్య సిబ్బంది కూడా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా స్టాళ్లను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ సేవలందించాలని వారికి తెలిపారు. నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇంత అంతరాయం కలగకుండా పోలీస్ శాఖతోపాటు, అగ్నిమాపక సిబ్బంది కూడా పోలీసు వారికి సహకరించాలని కోరారు. అలాగే మోదకొండమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, కమిటీ సభ్యులు శ్రీనాదు శ్రీనివాసరావు( దేవరపల్లి శ్రీను), మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు మాట్లాడుతూ గ్రామ దేవత మోదకొండమ్మ అమ్మవారి జాతర ఉత్తరాంధ్రలో ప్రత్యేకమైనది కావున ఒకరికి ఒకరు సహకరించి విజయవంతం చేయాలని పలు సూచనలతో పాటు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే అప్పారావు, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, తాసిల్దార్ రమాదేవి, విద్యుత్ అధికారులు, వైద్య అధికారులు, నియోజవర్గ స్థాయి పోలీస్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర మండల అధికారులు మరియు స్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు.

# 20 నుండి విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె

## కేంద్ర ఉక్కుశాఖామంత్రికి విశాఖ స్టీల్ పోరాటకమిటీ లేఖ!




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జగదాంబ వద్ద గల సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు, జిల్లా అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్‌లు పాల్గొన్నారు.

కేంద్ర ఉక్కుశాఖా మంత్రి హెచ్ డి కుమారస్వామి జనవరిలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించారు. ఆ రోజు ప్రకటించిన 11440 కోట్ల ప్యాకేజీ అప్పులు తీర్చడానికే ఉపయోగిస్తున్నారు. 4వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను అక్రమంగా బయోమెట్రిక్‌లో పేర్లు తొలగించి గేటు వద్ద ఆపివేసారు. గత 8 మాసాల నుండి స్టీల్ కార్మికుల జీతాలలో 25శాతం డబ్బులు లేవని కోత విధిస్తున్నారు. ఇంటి అద్దె చెల్లించడం లేదు. 16 రెట్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ప్రైవేటీకరణను ఆపకపోగా ఆర్‌సిలార్ మిట్టల్‌ను అనకాపల్లి జిల్లాలో ప్రోత్సహించి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఆర్సీలార్ మిట్టల్‌కు కట్టబెట్టాలని కూటమి ప్రభుత్వం కుట్రచేస్తున్నది. దీనిని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ తీవ్ర ఖండిస్తున్నది. మే 20వ తేదీ నుంచి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మెకు, పర్మినెంట్ ఉద్యోగులు ఒక్కరోజు సమ్మె చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

విశాఖ స్టీల్ యాజమాన్యం కార్యదర్శి సిఐటియు యూనియన్, జె.రామకృష్ణ (అదనపు ప్రధాన కార్యదర్శి) ఎఐటియుసి యూనియన్ నాయకులతో సహా 7గురుకు షోకాజ్‌నోటీసులు జారీచేసింది. మరో నలుగురు నాయకులను అక్రమంగా సస్పెండ్ చేయడం జరిగింది. గత 40 సం?ల నుండి దేశవ్యాప్తంగా జరిగిన 22 సమ్మెలు విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కూడా జయప్రదంగా జరిగాయి. ప్రతిసందర్భంగా విరామ సమయాల్లో కార్మికుల సమావేశాలు జరిగాయి. కానీ మే 13న బ్లాస్‌ఫర్నేస్ వద్ద జరిగిన మీటింగ్ ఫోటోలు తీసి 11 మందిపై అక్రమ చర్యలకు యాజమాన్యం పాల్పడిరది. ఏప్రిల్ 1వ తేదీ నుండి 1213 మందిని వి.ఆర్.ఎస్ పేరుతో తొలగించారు. గత 5 సం.ల నుంచి నిర్వాసితులతో సహా ఒక్క కార్మికుడిని కూడా రిక్రూట్‌మెంట్ చేయలేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికులపై పనిభారం తీవ్రంగా ఉంది. ఎం.ఎం.ఎస్.ఎన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రతి మిషన్‌వద్ద ఒక కార్మికుడు పనిచేయాలి. కానీ కార్మికులు లేనందువల్ల 4 మిషన్‌ల వద్ద ఒకే కార్మికుడు పనిచేస్తున్నారు. ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదు. కార్మికులను తొలగించడమే లక్ష్యంగా ప్రైవేట్ యాజమాన్యానికి ఉపయోగపడాలనే పద్ధతిలో యాజమాన్యం చర్యల చేపట్టింది. గత 4 సం?ల నుంచి విశాఖ స్టీల్‌ప్లాంట్ నూరుశాతం వాటాలు అమ్మకానికి వ్యతిరేకంగా కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లు కలిసి ఐక్యంగా పోరాడుతున్నాము అని అన్నారు.

# బకాయిలు చెల్లించకుంటే మన్ను తిని బ్రతకాలా!

## మన్నుతింటు ఉపాధి కూలిలు వినూత్న రితిలో అందోళన
## బిల్లులు చెల్లించే వరకు దశలవారీగా ఆందోళన



**చీడికాడ, (విశాఖ సమాచారమ్):-** ఉపాధి హమి కూలిలకు ఎనిమిది వారాలు భకాయిలు చేల్లించకుంటే మన్ను తిని బ్రతకలానా అంటు శుక్రవారం నాడు చీడికాడ మండలం అర్జునగిరి పని ప్రదేశంలో మన్ను తింటూ కూలీలు పెద్ద ఎత్తున ఆందోళన చేసారు బిల్లు చేల్లించె వరకు దశల వారిగా ఆందోళన చేస్తామని స్పష్టం వారు చేసారు, విరిగి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పల్గోని మాట్లాడారు, మార్చి ఇరవై నుండి ఈరోజు వరకు కూలిలకు ఒక్కరూపాయి కూడా ఇవ్వ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు ఇందులో పని చేస్తున్న ఉద్యోగులకు సైతం జీతాలు తేల్లించడం లెదని దీని పర్యావసానం తీవ్రంగా ఉంటుందని, హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం అమలు అస్తవ్యస్తంగా మారిందని దుయ్య బట్టారు రాష్ట్ర వ్యాప్తంగా. 28 లక్షల శ్రామికుల కుటుంబాలకు రూ.900 కోట్ల మేర కూలీ డబ్బులు బకాయి లుండటంతో పేదలు ఆకలితో అల మటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పథకం కింద పని చేసే దాదాపు 15 వేల మంది ఉద్యోగులు,సిబ్బంది మూడు నెలలుగా వేతనాలు అందక విల విలవిలాడి పోతున్నారని తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు దొరకని ప్రస్తుత వేసవి రోజుల్లో ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవించే పేదల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు నిబంధనల ప్రకారం.. ఉపాధి హామీ పథకం పనుల్లో పనిచేసే కూలిలకు 15 రోజుల లోపే వారి పనికి సంబంధించిన కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అయితే, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 27 లక్షల పేద కుటుంబాలకు సంబంధించిన 39 లక్షల మంది పేదలకు రెండు నెలలుగా చేసిన పనులకు కూలీ డబ్బులు చెల్లించ లేదని తెలిపారు.ఇలాగైతే ఎలా బ్రతకలానాంటు కూలీలు ఆందోళన చేందుతున్నారని తెలిపారు మరోవైపు.మెటీరి యల్ కేటగిరిలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, తదితర పనులు చేసిన వారికి రూ.2,500 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని అధికార వర్గాలే పేర్కొన్నాయని తెలిపారు.మరోవైపు ఉపాధి హామీ పథకం కార్యక్రమాల పర్య వేక్షణకు మండల కంప్యూటర్ సెంటర్ల (ఎంసీసీ) లో పని చేసే టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏ) పిల్డ్ అస్టేట్లు మొదలు రాష్ట్ర స్థాయి కార్యాలయంలో పనిచేసే దాదాపు ఏడు వేల మంది వివిధ స్థాయిల ఉద్యోగుల వరకు ఫిబ్రవరి నెల నుండి వేతనం ఇప్పటి వరకు చెల్లించలేదని రెండు రోజులు క్రితం టెక్నికల్ అస్టెంట్లుకు ఒకనెల జీతం ఇచ్చారని తెలిపారు గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పథకం పను లను నిత్యం పర్యవేక్షించే ఫీల్డు అసిస్టెంట్లకు, రాష్ట్ర స్థాయి గ్రామీ ణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో పనిచేసే కొన్ని కేటగిరీల ఉద్యోగులు 8 వేల మందికి మార్చి నెల నుంచి వేతనం ఇవ్వలేదన్నారు మొత్తంగా దాదాపుగా 15 వేల మందికి జీతాలు ఇవ్వక పోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితులు మునుపు ఎన్నడు లేవని చేసిన పనులకు వెంటనే బిల్లులు చేల్లించాలి సమ్మర్ ఎలవెన్సు తట్ట గున పాపం మంచి నీళ్ళకు డబ్బులు చెల్లించాలని ఫేసిప్పులు టెంట్లు మేడికల్ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు, ఈకార్యక్రమంలో అధికసంఖ్యలో కూలీలు పాల్గోన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, రైతు శాఖల సమావేశం

**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంలో కన్వర్జెన్సీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ అధికారిని డి.రూప మండలంలో గల పలు రైతు సేవా కేంద్రాలకు సంబంధించిన ఇన్చార్జులు, గ్రామ రెవెన్యూ అధికారులు తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ బి. వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో కౌలు రైతులందరికీ అందరిని గుర్తించి వారికి సాగు హక్కు పత్రాలను అందజేయాలన్నారు. అన్నదాత సుఖీభవ ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ కౌలు రైతులకు ఆకుపత్రాలను అందజేసే విధంగా ప్రాణాలికలు తయారు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అందించే ప్రతి సంక్షేమ పథకం అందే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన తెలిపారు.

విధి నిర్వహణలో ఏ ఒక్కరు అలసత్వం వహించిన అటువంటి వారి పైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏవో. రూప పలువురు రెవిన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## డీఎస్సీ - విద్యాదృక్పథాలు

### జాతీయ విద్యావిధానం

**మాతృభాషలోనే వీలైనంత బోధన!**

మొదటి జాతీయ విద్యావిధానం - 1968 (10౦2౦3 అమలు)

రెండో జాతీయ విద్యావిధానం - 1986 (10 అంశాల పాఠ్య ప్రణాళిక)

సవరించిన జాతీయ విద్యా విధానం - 1992

మూడో జాతీయ విద్యావిధానం - 2020

అధ్యక్షుడు - కె.కస్తూరి రంగన్ (ఇస్రో మాజీ ఛైర్మన్) కార్యదర్శి - షకీలాబీ సభ్యులు (7): జీఎంఆర్ శ్రీధర్, మంజుల్ భార్గవ్, మజర్ ఆసిఫ్, రామ్ శంఖర్ కురిల్, టి.వి.కట్టమణి, వసుధా కామత్, కృష్ణమోహన్ త్రిపాఠి.

2015లో విద్యాశాఖ మంత్రి స్మృతి ఇరానీ, టీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జాతీయ విద్యావిధాన మూల్యాంకన కమిటీ ఏర్పాటైంది.

2016లో మూల్యాంకన కమిటీ జాతీయ విద్యావిధాన ముసాయిదాను తయారు చేసింది.

2017లో కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యావిధానం -2020 తయారీ కోసం కస్తూరి రంగన్ నేతృత్వంలో జాతీయ విద్యావిధాన ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసింది.

2019, మే 31న ఈ కమిటీ 484 పేజీల నివేదికను అప్పటి విద్యాశాఖమంత్రి రమేష్ నిషాంక్ పోక్రియాల్‌కి సమర్పించింది. ఈ నివేదిక 19 అంశాల్లో మార్పులు సూచించింది.

2020, జులై 29న జాతీయ విద్యావిధానం -2020ను కేంద్రం ఆమోదించింది. ఇందులో 27 అధ్యాయాలు, నాలుగు భాగాలున్నాయి.

1) పాఠశాల విద్య
2) ఉన్నత విద్య
3) దృష్టి సారించాల్సిన అంశాలు
4) అమలు.

**వ్యాఖ్యలు**

1) పూర్వ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు కొనసాగింపు ఉండాలి.

2) పాఠ్య - సహపాఠ్య అంశాలు, సాధారణ - వృత్తివిద్య అనేవి విడివిడిగా ఉండవు. వీటిని పాఠ్య ప్రణాళికలో భాగం చేసి మూల్యాంకనం చేయాలి.

3) ఉన్నత విద్యలో సైన్స్, సోషల్ అంశాలు వేర్వేరుగా ఉండవు. వీటిని విద్యార్థి తన అభిరుచి ఆధారంగా ఎంపిక చేసుకోవచ్చు.

ఉదాహరణ: తెలుగు, గణితం, వృక్షశాస్త్రం

**ముఖ్యాంశాలు**

1) 10౦2౦3 కి బదులు 5౦3౦3౦4 ని ఉపయోగించాలి.

5 సంవత్సరాలు : పూర్వ ప్రాథమిక విద్య (3-6) ౦ 1, 2 తరగతులు - (7-8) : పునాది దశ

3 సంవత్సరాలు - 3, 4, 5 తరగతులు (9, 10, 11) - తయారీ దశ

3 సంవత్సరాలు - 6, 7, 8 తరగతులు (12, 13, 14) - మిడిల్ స్కూల్

4 సంవత్సరాలు - 9, 10, 11, 12 తరగతులు (15, 16, 17, 18) - మాధ్యమిక విద్య లి(పూతమిమా)

అంగన్‌వాడీల్లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని పెట్టాలి.

నేషనల్ మిషన్ ఫర్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (విలీనీలివి) సంస ఏర్పాటు చేయాలి. దీని లక్ష్యం చదవడం, రాయటం, గణితం రాని పిల్లలకు (5 కోట్ల మంది) వారికి నేర్పించటం లేదా 3ళి లను నేర్పించటం.

సాధారణ ప్రాంతాల్లో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:30

సాంఘికంగా, ఆరికంగా వెనుకబడిన ప్రాంతాల్లో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:25

గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యతను పెంచడానికి ప్రత్యేక విద్యా జోన్లు ఏర్పాటు చేయాలి.

పుస్తక పఠనం పెంచడానికి జాతీయ పుస్తక ప్రోత్సాహ విధానాన్ని అమలుచేయాలి.

3, 5, 8 తరగతుల్లో అధికారులతో మూల్యాంకనం చేయించాలి.

10, 12 తరగతులకు బోర్డు పరీక్షలు ఉండాలి.

వృత్తి, వ్యాయామ, కళా విద్యలను పాఠ్య ప్రణాళికలో భాగం చేసి వాటిని కూడా మూల్యాంకనం చేయాలి. (సర్టిఫికెట్లు ఇవ్వాలి)

6వ తరగతి నుంచి వృత్తి విద్యకు సంబంధించిన అవగాహన కల్పించాలి.

9వ తరగతి నుంచి వృత్తి విద్యా నైపుణ్యాలు నేర్పించాలి.

**బోధనా పద్ధతి:** కళా సమన్విత (బోధనలో కళలు నేర్పాలి), క్రీడాసమన్విత (ఆడుతూ పాడుతూ చదవాలి)

**బోధనా భాష:** కనీసం 5వ తరగతి వరకు మాతృభాష, కుదిరితే వీలైనంత వరకు మాతృభాష.

ఒక వేళ ఇంటి భాష, బోధనా భాష వేర్వేరు అయితే ద్విభాషా బోధనను అలవాటు చేయాలి.

త్రిభాషా సూత్రాల్లో కనీసం 2 భారతీయ భాషలనైనా చదవాలి. (ఇంగ్లిష్, హిందీ, తెలుగు)

ప్రోగ్రెస్ రిపోర్టు సమగ్రంగా, బహుముఖంగా, ప్రగతిని ప్రతిబింబించేలా ఉండాలి.

కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో మూల్యాంకనం కోసం ఏర్పడిన సంఖ్య - పరాఖ్ (శితిళితిరీబీ)

(ఫర్ఫార్మెన్స్ అసెస్‌మెంట్‌బీ రివ్యూ అండ్ అనాలసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఫర్ హెూలిస్టిక్ డెవలప్‌మెంట్)

4 సం.ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సు అమలు చేయాలి. (డిగ్రీతో పాటు)

డిగ్రీ తర్వాత బీఈడీ వ్యవధి - 2 సంవత్సరాలు

4 సంవత్సరాల డిగ్రీ చదివిన తర్వాత బీఈడీ - ఏడాది

ఎన్‌సీఈఆర్‌టీ, ఎన్‌సీటీఈ సహకారంతో 'ఉపాధ్యాయ విద్యకు తగిన జాతీయ పాఠ్యప్రణాళిక' తయారు చేయాలి.

ప్రతి ఉపాధ్యాయుడికి ఏడాదికి 50 గంటల శిక్షణ ఇవ్వాలి.

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనారిటీ బాలికల నమోదుకు జెండర్ ఇన్‌క్లూసివ్ ఫండ్ (జీఐఎఫ్) ఏర్పాటు చేయాలి.

కస్తూర్బా విద్యాలయాలను 12వ తరగతి వరకు పెంచాలి.

పాఠశాల ప్రమాణాల నిర్ధారణ కోసం 'రాష్ట్ర పాఠశాల ప్రమాణాల సంస' (ఎస్ఎస్ఎస్ఏ)ను ఏర్పాటు చేయాలి.

రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలో ళీశితితినీ ను తయారు చేయాలి.

(స్టేట్ క్వాలిటీ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ ఫ్రేమ్‌వర్క్)

లి 2030 నాటికి కళాశాలలన్నీ మల్టీ డిసిప్లినరీగా మారాలి. (వృత్తి, కళ, చదువు నేర్పాలి)

డిగ్రీ కోర్సుల నిర్మాణం, కాలం సవరించాలి. మూడేళ్ల డిగ్రీ, 4 సంవత్సరాల పరిశోధనతో కూడిన డిగ్రీ ఏర్పాటు చేయాలి. (ఎం.ఫిల్‌ని కలిపేశారు)

ఒక వేళ ఏదైనా కోర్సులో చేరి ఏడాది తర్వాత బయటికి వెళ్తే సర్టిఫికెట్ ఇవ్వాలి. రెండేళ్ల తర్వాత బయటికి వెళ్తే డిప్లొమాను, మూడేళ్ల తర్వాత వెళ్తే డిగ్రీని, నాలుగేళ్ల తర్వాత పరిశోధనతో కూడిన డిగ్రీను ఇస్తారు.

## నూకాంబిక మాల ధారణ సంఘను సత్కరించిన కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** శ్రీ నూకాంబిక అమ్మవారు మాల ధారణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న జనసేన కార్యాలయంలో శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ను సంఘ సభ్యులు కలుసుకొని శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్తమావాస్య జాతర మహోత్సవాలు రాష్ట్ర పండుగ నెలరోజులు అద్భుతంగా కనీవినీ ఎరుగని రీతిలో జరిపించినందుకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే నెల రోజులు పాటు ప్రశాంత వాతావరణంలో అమ్మవారి జాతర మహోత్సవాలు నెల రోజులు ఆలయాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్న జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రామ్ కి కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే శ్రీ నూకంబిక దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను కమిటీ సభ్యులకు తమ సంస్థకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన ఆలయ డిప్యూటీ కమిషనర్ వేంపల్లి రాంబాబు కు అభినందనలు తెలిపారు . మాల ధారణ భక్తులు చైర్మన్ నాగశ్రీను ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాల ధారణ సంఘ గురు స్వామి పొలిమేర శ్రీను ను ఎమ్మెల్యే రామకృష్ణ శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు మల్ల గణేష్ కోలపర్తి శ్రీను, సూరిశెట్టి శ్రీను సూరిశెట్టి ఉదయ్, మద్దాల అజయ్, పవన్, తేజ, రాజు, కృపాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ చోరీ నిందితుల అరెస్టు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి): –** మండలంలోని వడ్డాది సబ్ పోస్ట్ ఆఫీస్ లో గత నెల 17 న జరిగిన దొంగతనం లో పాల్గొన్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ ఏ. శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం వడ్డాది ఎస్సీ కాలనీకి చెందిన ముగ్గురు యువకులు వడ్డాది సబ్ పోస్ట్ ఆఫీస్ లో ఏప్రిల్ 17వ తేదీన చొరబడి పోస్ట్ ఆఫీస్ కి సంబంధించిన రూ. 67855 నగదును చోరీ చేశారు. సిసి ఫుటేజీలో తదితర మార్గాల్లో పరిశీలించి చోరీ చేసిన నగదును స్వాధీనం చేసుకొని చోరీకి పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ చోరీ కేసును చేదించడంలో హెడ్ కానిస్టేబుల్ అర్జున్, గణేష్ వెంకట్ తదితరులు ప్రతిభ కనబరిచారు. నిందితులను ముగ్గురు రిమాండ్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమం లో అదనపు ఎస్ఐ ఎన్ భాస్కర్, కనక తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ నిర్మూలించే దిశగా పయనిద్దాం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** ప్రజల భాగస్వాగతంతో డెంగ్యూను సమర్ధవంతంగా నియంత్రించవచ్చని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మలేరియా కె వి ఎస్ ప్రసాదరావు అన్నారు. నేషనల్ డెంగు డే సందర్భంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అవగాహన ప్రదర్శన, అనంతరం ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడిస్ దోమలు కుట్టడం వల్ల డెంగ్యూ జ్వరాలు వ్యాపిస్తాయని , రానున్న వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. దోమలు పెరిగే ప్రదేశాలు , వాటి నియంత్రణ చర్యలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం ద్వారా డెంగీ జ్వరాల వ్యాప్తిని నియంత్రించవచ్చు అని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి ఎం. తులసి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఫ్రైడే డ్రైడే పటిష్టంగా అమలు చేయడం, దోమలు పెరగకుండా ఎటువంటి చర్యలు చేపట్టాలి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని కూడా భాగస్వామ్యం చేయడం ద్వారా దోమల అభివృద్ధిని అరికట్టి జ్వరాల సంఖ్యను బాగా అదుపు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి, ఎంపీహెచ్ఈఓ తిరుపతిరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ నగేష్ పట్నాయక్, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, జీవీఎంసీ యాంటీ లార్వా ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పాడేరులో తిరంగా ర్యాలీ

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** పాడేరులోని శనివారం తిరంగా ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగింది అని పాడేరు టి డి పి ఇంచార్జి గిడ్డి ఈశ్వరి తెలిపారు. పాకిస్తాన్ పెహల్గామ్ లో పర్యాటకులపై చేసిన దాడికి ప్రతిదాడిగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో నిర్వహించిన దాడితో మన సైన్యం సత్తా ఏంటో పాకిస్తాన్ కి తెలిసి వచ్చింది. ఉగ్రవాదాన్ని పీచమని పించేలా చేసిన ఈ పోరాటంలో సైన్యం ప్రదర్శించిన సాహసం ప్రశంసనీయం. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను, పహల్గాం దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను అప్పగించే వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరికలు నేపథ్యంలో లిఆపరేషన్ సింధూర్లి పై దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా పాడేరులో 17వ తేదీన లితిరంగా ర్యాలీలి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గం ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఆమె కోరారు.

# 16వ ఆర్థిక సంఘ సమావేశంలోఎంపీపీ పలు కీలక సూచనలు

## పాల్గొన్న అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):–** తిరుపతిలో డాక్టర్ సౌమ్య క్రాంతి గౌస్ నేతృత్వంలో గురువారం జరిగిన 16వ ఆర్థిక సంఘ కమిషన్ సమావేశం లో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు పాల్గొన్నారు. 2011 లెక్కల ప్రకారం నిధులు మంజూరు చేయడం ఏంటని మండలంలోని 45 వేలకు పైగా ఇప్పటికీ జనాభా పెరుగుదల ఉంది కాబట్టి అప్పటి లెక్కల ప్రకారం 117 రూపాయలు ప్రతి వ్యక్తికి మంజూరు చేసే వారిని ఇప్పుడు ప్రస్తుత జనాభా ఆధారంగా 900 రూపాయలు చొప్పున సంవత్సరానికి 11 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని అందుకు ఈ ఆర్థిక సంఘం నిధులు ఉపయోగపడాలని కోరారు. అవకాశం ఉన్నంత వరకు పూర్తిస్థాయి నిధులు మంజూరు చేయాలన్నారు. ప్రధానంగా టైడ్ లో త్రాగునీరు, పారిశుద్ధ్యనికి ప్రాధాన్యతని ఇస్తూ అత్యవసర పనులు వేగవంతం చేసుకోవాలన్నారు. అలాగే అన్ టైడ్ లో రోడ్లు కాలువల నిర్మాణం పనులు ఇతర వసతులు అలాగే సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్ ఇతర వసతులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పైన అన్నింటికీ పూర్తి గా కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది కనుక చేపట్టే పనులపై జీఎస్టిని పూర్తిగా ఎత్తివేయాలని దాంతో మరికొన్ని నిధులు గ్రామాల్లో అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. నెలరోజుల వ్యవధిలో మళ్లీ రెండో సారి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి స్థానిక సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇతర ప్రధాన సమస్యలకు నిధులు ఎంత మేరకు అవసరం ఉంటాయో వాటి తాలూకా వివరాలు అభివృద్ధి చేసుకునేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్లను రూపొందించాలని అత్యవసర నిధులు, తక్షణ అభివృద్ధి తదితర అంశాలను పై మన ప్రాంతాల్లో ఉన్న ఇబ్బందులపై అవకాశం రావడంతో అన్ని వివరించడం జరిగిందని ఎంపీపీ అన్నారు. అత్యవసర పనుల కోసం వెసులుబాటు కల్పించాలని అలాగే అభివృద్ధి పనులు చేపట్టిన వెంటనే నాణ్యత పరిశీలన అనంతరం నిధులు నిర్లక్ష్యం చేయకుండా మంజూరు చేసినట్లయితే వేగవంతం అవుతాయని వాటిపై ప్రత్యేక దృష్టి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా నూతనంగా నిర్మించిన కాలనీలలో కావలసిన అభివృద్ధి, మౌలిక వసతులు ప్రత్యేకంగా మండలాల్లో ప్రకృతి సిద్ధమైన పచ్చదనం వంటి అభివృద్ధి కార్యక్రమాలను అంచలంచలుగా చేపట్టాలని కోరమన్నారు.

# విశాఖలో సేంద్రియ మామిడి పండ్ల మేళా

- శని, ఆది వారాలలో విశాలాక్షి నగర్ బివికె కళాశాలలో.
- అరుదైన మామిడి పండ్ల మేళాకు తరలి రండి
- పాలెం నేచురల్స్ అశోక్, కార్యదర్శి, గోఆదారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** సేంద్రియ మామిడి పండ్ల మేళాను జయప్రదం చేయమని గో ఆదారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం కార్యదర్శి పాలెం నేచురల్స్ అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం విశాలాక్షి నగర్ లోని బివికె విద్యా సంస్థలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం సాయంత్రం 5 గంటల నుండి ఆదివారం రాత్రి వరకు విశాలాక్షి నగర్ బివికె కళాశాలలో మామిడి పండ్లు మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేళాలో పంచదార కలిశాలు, పండూరి మామిడి, కొత్తపల్లి కొబ్బరి, స్వాగతం, అమృతం, పాపారాజు గోవా, నాగులపల్లి ఇరసాలు, హైదర్ సాయిబు, జహంగీర్, పెద్ద రసాలు, చిన్న రసాలు, బంగినపల్లి, సువర్ణ రేఖ కొబ్బరి అంటు, ముంత మామిడి ,సన్నాకులు, దొండకాయ , ఇమామ్ పసంద్ తదితర రకాలు ఈ మేళాలో అమ్మకానికి అందుబాటులో ఉంటాయని అన్నారు.

ఈ మేళా కు వచ్చే వారు గుడ్డ సంచులు, గోగు నార సంచులు తీసుకుని రావాల్సిందిగా కోరుతున్నామన్నారు . సమావేశంలో సంఘం నేతలు రుషి, నరేంద్ర, అశోక్ కుమార్, అప్పాజీ, సత్య మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం పోరాడుతున్న మన సైనికుల త్యాగాలకు వందనం

- ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తానీయులను మట్టి కరిపించిన భారత్ సైనికులకు అందరం అండగా ఉండాలి
- పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ ర్యాలీ విజయవంతం




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):–** మన భారతదేశం కోసం అనునిత్యం శ్రమిస్తూ ప్రత్యర్థులను మట్టి కరిపిస్తూ తమ ప్రాణాలను సైతం అర్పిస్తున్న భారత సైనికుల సేవలు అభినందనీయమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. భారత్ పై దాడి చేసిన పాకిస్తాన్ ను ఆపరేషన్ సింధూర్ ద్వారా ఎదురుదాడి చేసి విజయవంతం అయిన సందర్భంగా భారత సైనికులకు మద్దతుగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాలు పట్టుకొని సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పార్వతిపురం పాత బస్టాండ్ లో ప్రారంభించి అక్కడి నుంచి నాలుగు రోడ్లు జంక్షన్, మెయిన్ రోడ్డు మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి, జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకైతే జాతీయగీతం విన్నా, జాతీయ పథకం చూసినా నాలో తెలియని ఉత్తేజం వస్తుందని, దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మన భారతీయ సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీకి పిలుపునివ్వడం జరిగిందని, ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. మన భారత ప్రభుత్వం మన జవాన్లకు అత్యాధునికరణ మిస్సయిల్స్ ను అందించడం ఆనందంగా ఉందని, ఈ కారణం వల్లే ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేయడం జరిగిందని, ఇది చాలా ఆనందించదగ్గ విషయం అన్నారు. ఇండియాతో పెట్టుకుంటే నామ రూపాలు లేకుండా చేస్తామని మన సైనికులు పాకిస్థాన్ కు ఆపరేషన్ సింధూర్ ద్వారా రుజువు చేశారన్నారు. మనం తలచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ మ్యాప్ ను తొలగించే శక్తి ఉందన్నారు. ఆపరేషన్ సింధూర్ కి ప్రధాన నాయకత్వం వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరోసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. అలాగే ఈ సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని, ఇదే స్ఫూర్తితో మన భారతదేశాన్ని అందరం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలిసెట్ ఫలితాల్లో వీనస్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం - 25 మంది విద్యార్థులకు ర్యాంకులు


P. Hasini


S. Tulasi


P. Jaya Sri


K. Kesava


A. UshaSri

**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** ఏప్రిల్ 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పాలీసెట్ పరీక్షా ఫలితాల్లో వీనస్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం సృష్టించింది. వీనస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ తాళ్ళపురెడ్డి నాగచంద్ర ఒక ప్రకటన ద్వారా ఇనిస్టిట్యూట్ నుండి 25 మంది విద్యార్థులు ప్రతిభ కనపరిచారని తెలియజేశారు. పరీక్షను 120 మార్కులకు పెట్టగా కిలపర్తి కేశవ 114 మార్కులు సంపాదించి మాడుగుల నియోజకవర్గంలో మొదటి స్థానం సంపాదించాడు. సాలది తులసి 111 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సంపాదించింది. పొలమరిశెట్టి జయశ్రీ 109 మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించింది. ఆడారి ఉషశ్రీ 108 , బర్ల యశ్వంత్ 107 , పట్నాల హాసిని 106, తూరుబిల్లి ధనుంజయ్ 104, పెన బోయిన ప్రదీప్ చంద్ర 103, జల్ది గుణ శ్రీ 100, గౌరీ పట్టపు సిరివర్షిణి 96, భూశాల నాగ వెంకట ఈశ్వరరావు 93, గొర్లి సందేశ్ 92, దూడల హేమంత్ 92, గొర్లి హేమ శృతి 89, కొలిపిల్లి వైష్ణవి 88, మల్ల వంశీకృష్ణ 87, ఆడారి లక్ష్మి సంపత్ కార్తీక్ 86, సకల పూర్ణిమ 85, కర్రి భరత్ వినయ్ 84, కర్రి లావణ్య 81, మురళి రంజిత్ కుమార్ 79, కోట్ని బద్రీనాథ్ 78, పప్పల త్రివేణి 75, సాడి గౌతమ్ కుమార స్వామి 75, శిర జయవర్ధన్ 74. ఈ 25 మందికి తాళ్ళపురెడ్డి నాగచంద్ర శిక్షణ ఇచ్చారు. నియోజకవర్గంలో మొదటి ఐదు స్థానాలు వీనస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. మంచి మార్కులు సంపాదించినందుకుగాను పిల్లలు మరియు తల్లిదండ్రులు ఊరి పెద్దలు ఇన్స్టిట్యూట్ కి ఇన్స్టిట్యూట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

## మేయర్‌ను సత్కరించిన జీవీఎంసీ కాంట్రాక్టర్స్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి వి వి నాగరాజు, జనరల్ సెక్రెటరీ ఎం సంజీవరెడ్డి , అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మేయర్ ఛాంబర్ లో విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి విశాఖ నగర మేయర్ పదవిని అధిరోహించినందుకు గానూ అభినందనలను తెలుపుతూ ఘనంగా సత్కరించారు.

ఈ సత్కార సభలో మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను దక్కించుకున్న జీవీఎంసీ కాంట్రాక్టర్లు పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఇప్పటికే పనులను పూర్తి చేసి, మిగిలిన పనులను ప్రారంభించేందుకు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులను మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కాంట్రాక్టర్లు మేయర్ ని కోరగా, మేయర్ స్పందిస్తూ సంబంధిత కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లుల విడుదలపై కలెక్టర్ తో చర్చించి బిల్లును అందించే ఏర్పాటు చేస్తానని, పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాల్సిందిగా జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ సభ్యులకు మేయర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎడ్ల బండ్ల పందెంలో విజేత చుక్కపల్లి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):–** మండలం లోని లక్కవరం గ్రామంలో రొంగలి సంజీవరావు వరలక్ష్మి దంపతుల కుమారుడు వివాహం సందర్భంగా వినూత్నంగా, గ్రామీణ క్రీడలను ప్రోత్స హించేందుకు గురువారం ఎడ్ల బళ్లు పందాలను నిర్వహించారు. లక్కవరం గ్రామంలో నిర్వహించిన ఎడ్లు బళ్లు పందెం లో చీడికాడ మండలం చుక్కపల్లి గ్రామనికి చెందిన సామాలమ్మ తల్లి ఎడ్లు ప్రథమ స్థానంలో నిలిచి రూ.12,000లు గెలుపొందగా, రెండవ బహుమతి రూ10,000లు లెక్కలవానిపాలెం కు చెందిన శ్రీ పెద పైడమ్మ తల్లి గ్రూపు గెలుచుకున్నారు. 3వ స్థానంలో వావిలపాడు కు చెందిన పరదేశమ్మ గ్రూపు రూ. 8,000లు గెలుపొందగా, నాలుగో స్థానంలో లక్కవరం కు చెందిన సిద్ధి వినాయక గ్రూపు రూ. 6,000లు, ఐదవ స్థానంలో చుక్కపల్లికి చెందిన మురుకుర్తి హరికృష్ణ రూ.4,000 లు ఆరో స్థానంలో నర్స య్యపేటకు చెందిన ముమ్మిన రామకృష్ణ రూ.2,000లు గెలుపొందారు. గ్రామంలో రొంగలి వారి వివాహ మహోత్సవ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల బళ్లు పందాలు చూపరులను ఆకట్టుకోగా, యువతకు ఆదర్శంగా నిలిచారు. విజేతలకు బహుమతులను గ్రామ సర్పంచ్ శీరంరెడ్డి వెంకటరమణ (శ్రీను), పెళ్లి కుమారుడు రొ0గలి శివకుమార్, గ్రామ పెద్దల చేతుల మీదగా అందచేశారు.

## "జాతీయ డెంగ్యూ దినోత్సవం"




**తాళ్లపూడి : (విశాఖ సమాచారమ్ ప్రతినిధి కొల్లి చినబాబు):** తాళ్లపూడి లో ర్యాలీ 2025 ఈనెల 16న "జాతీయ డెంగ్యూ దినోత్సవం" సందర్భంగా తాళ్లపూడి వైద్యాధికారిణి డాక్టర్ హారిక గుప్తా డెంగీ వ్యాధి గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎమ్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ పగలు కుట్టే దోమ తోనే డెంగీ వ్యాధి వస్తుంది కాబట్టి ప్రజలు అప్రమత్తం గా ఉండి దోమలు పెరగకుండా పరిసరాల ను పరిశుభ్రం గా ఉంచుకోవాలి తద్వారా దోమలు పెరగకుండా చేసుకోవచ్చు అన్నారు.

ఆర్థోవైరస్ తరగతికి చెందిన నాలుగు రకాల డెంగ్యూ వైరస్ ల వల్ల ఈ వ్యాధి వస్తుంది.ఇది మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజిప్టై దోమలద్వారా సంక్రమిస్తుంది.

ఆడ ఏడిస్ ఈజిప్టై దోమకాటు ద్వారా ఈ వ్యాధి వస్తుంది. ఈ జాతి దోమ పైన నల్లటని, తెల్లని చారలు ఉండుటవలన దీనిని టైగర్ దోమ అనికూడా పిలుస్తారు. ఈ దోమలు ఇంటిలోపల, ఆవరణలో ఉంటాయి. పగటిపూట మాత్రమే కుడతాయి.ఇవి ఎక్కువ దూరం (400 మీటర్లు) ఎగరలేవు. అన్ని రకాల దోమలకంటే ఈ దోమ చాలా బరువైనది.డెంగ్యూ వైరస్ తో సోకిన దోమలోనే కాకుండా దోమ గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుంది. కాబట్టి త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుంది. ఈ దోమ మంచినీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడుతుంది. ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువసార్లు కూడా డెంగీ రావచ్చు అని పేర్కొన్నారు.

దోమలు పుట్టకుండా కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.

2nd pages111.qxd 5/16/2025 7:51 PM Page 7



# గిరిజన గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



**మక్కువ:** గిరిజన గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గిరిజనశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం మక్కువ మండలం అనసభద్ర పంచాయతీ పరిధిలో మూలవలస గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీ పరిధిలోని మూలవలస, గుంటభద్ర, పనసభద్ర, మెండంగి, చిలకమెండంగి, బందమెండంగి, దుగ్గేరు తదితర గ్రామాలకు చెందిన 150 కుటుంబాలకు పైగా గిరిజన ప్రజలు తెదేపాలో చేరగా, వారిని కండువ వేసి ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తెదేపా అండగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సమావేశానికి ముందు మూలవలస గ్రామదేవత గంగమ్మతల్లి ఘటాలను ఆమె దర్శించుకున్నారు. ఈసందర్భంగా మంత్రి అమ్మవారికి చీరను సమర్పించి ఘటాలను తలపై మోశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షులు గుల్ల వేణుగోపాల నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువ నిర్మాణం పనులు చేపట్టాలి:కోన డిమాండ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** మండలం లోని మూలపేట గ్రామం ఈగల వారి వీధిలో మురికి కాలువలు నిర్మాణం పనులు చేపట్టాలని గ్రామ అభివృద్ధి కమిటీ కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలో నిర్మాణం పనులు నిలిపి వేసిన స్టలం లో ఆయన కాలనీ ప్రజలతో కలిసి పర్యటన చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనేటికీ 2నెలలు కావస్తున్న కాలువ పనులు చేపట్టలేదు అని, దీనితో చిన్న పిల్లలు ఆ గోతులు పడి గాయాలు అయినసంఘటనలు ఉన్నాయి అని దీనిపై అధికారులు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించు కోలేదు అని వాపోయారు. ఇప్పటి కైన అధికారులు సమస్య పరిష్కారం చేయాలనీ లేకుంటే గ్రామస్తులు కలిసి ఆందోళన చేస్తాం అని తెలిపారు. కార్యక్రమం లో ఈగల అరుణ, ముత్యాలమ్మ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# సత్యవరంలో భారీగా ఈదురు గాలులు

- చెట్లు పడడంతో నేలకూలిన విద్యుత్ స్తంభాలు
- ఎగిరిపోయిన ఇంటి పైకప్పు



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** మండలంలోని సత్యవరం గ్రామంలో భారీ ఈదురుగాలలో వేయడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో మాడుగుల మండలం సత్యవరం గ్రామం లోని చెట్లని పడిపోవడంతో గ్రామం అస్తవ్యస్తమైనది. కొన్ని చెట్లు విద్యుత్ తీగలపై పడి అనేక విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. అంతేకాకుండా గ్రామంలోని గృహాలపై ఉన్న రేకులతో ఉన్న పైకప్పులు అమాంతం ఎగిరిపోయాయి. స్థానిక ప్రదేశాల్లో ఉన్న ఇటుకల బట్టి కార్మికుల పాకలు గాలికి ఎగిరిపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. హుదుద్ తుఫాను వంటి బలమైన గాలులు రావడం వల్ల ఇంతటి నష్టం వాటిల్లిందని గ్రామ పెద్ద జెర్రిపోతుల సూర్యనారాయణ తెలిపారు. రహదారి రాకపోకలకై గ్రామస్తులంతా పనిచేస్తున్నట్లు తెలిపారు. అధికారులు తగిన సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు.

## చరిత్రలో ఈ రోజు (మే 17)

**జననాలు:**

1749: ఎడ్వర్డ్ జెన్నర్, భౌతిక శాస్త్రవేత్త.

1906: శ్రీరంగం నారాయణబాబు, తెలుగు కవి

1920: శాంతకుమారి, సినీ నటి

1930: కుముదిని లఖియా, భారతీయ కథక్ నృత్యకారిణి, నృత్య దర్శకురాలు. పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డుల గ్రహీత.

1933: చెల్లపిళ్ల సత్యం (సత్యనారాయణ), సంగీత దర్శకుడు

1945: బి.ఎస్. చంద్రశేఖర్, భారత క్రికెటర్.

1969: అనుపమ గోఖలే, భారతీయ చెస్ క్రీడాకారిణి. పద్మశ్రీ, అర్జున అవార్డుల గ్రహీత.

1983: సాగర్ కె.చంద్ర , తెలుగు చలనచిత్ర దర్శకుడు.

1986: ఛార్మి, సినీ నటి.

**మరణాలు:**

1971: మల్లెల దావీదు, తెలుగు క్రైస్తవ కీర్తనాకారుడు

1996: వెనిగళ్ళ సుబ్బారావు, పెళ్ళిమంత్రాల బండారం పుస్తకం రాసిన హేతువాది

2007: టి.కె.దొరైస్వామి, భారతదేశ కవి, రచయిత.

2013: కలేకూరు ప్రసాద్, సినీ గేయరచయిత, సాహితీ విమర్శకుడు, మార్క్సిస్టు విశ్లేషకుడు ప్రజాకవి.

2016: పశ్య రామిరెడ్డి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు.

2016: వింజమూరి సీతాదేవి, సంగీతకారిణి, గాయకురాలు , రచయిత

2019: రాళ్ళపల్లి వెంకట నరసింహ రావు, తెలుగు చలనచిత్ర నటుడు

**దినోత్సవాలు:**

ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవం.

ప్రపంచ రక్త పోటు దినోత్సవం

# అక్రిడిటేషన్ పరిశీలనకు ముగ్గురు మంత్రులతో కమిటీ నియామకం : ఎపిజేయు హర్షం





**విజయవాడ, (విశాఖ సమాచారమ్):–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ఎక్రిడిటేషన్ 2025 కి నిభందనలు రూపొందించటంలో సంపూర్ణంగా పరిశీలించేందుకు రాష్ట్ర హౌసింగ్ మరియు సమాచార శాఖామంత్రి కొలుసు పార్ధసారధి,టూరిజం సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్,ఫైనాన్స్, ప్లానింగ్, సి టి అండ్ లెజిస్లేటివ్ మంత్రి పయ్యావుల కేశవ్ లు సభ్యులుగా ప్రభుత్వం త్రిసభ్య కమిటీని నియమిస్తూ గురువారం ఆదేశాలు జారీచేయ్యటం పట్ల ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ (ఏ పి జే యు ) హర్షం వ్యక్తం చేసింది.

ఈ రోజు ఏ పి జే యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాలే వాసుదేవ నాయుడు, చలాది పూర్ణచంద్ర రావు లు నేడు ఇక్కడ ఒక ప్రకటన విడుదల చేశారు. అక్రీడేషన్ జి. ఓ రూపొందించేందుకు తద్వారా ఆ జి ఓ నిబంధనలు నాల్గవ ఎస్టేట్ గా ప్రాముఖ్యం చెందిన జర్నలిజం విలువ కాపాడేందుకు అవసరమైన నిభందనలు రికమెండ్ చేసి పాత్రికేయ వృత్తి స్టాండర్డ్ ని కాపాడాలని వారు ఆ ప్రకటనలో కోరారు.ఇందుకు మండల జిల్లా రాష్ట్ర స్థాయిల్లో పనిచేసే విలేకర్లకు అక్రీడేషన్లు నిభందనలు రూపొందించి కచ్చితంగా అమలు చేసి అర్హులందరికీ అక్రీడేషన్లు జారీచెయాలని వారుకోరారు.

అయితే ప్రస్తుతం వున్న జి. ఓ లో పూర్వపు జి. ఓ లను కూడ ఉదహరిస్తూ ఉందని, అప్పటికి, ఇప్పటికి మీడియా రంగంలో వచ్చిన మార్పులు గుర్తించి. పాత వాటిని రిఫరెన్స్ గా పెట్టకుండా పూర్తిగా కొత్త జి. ఓ ని రూపొందించేందుకు తద్వారా జర్నలిజం విలువలు కాపాడటంతో పాటు, వృత్తికి అంకితమైన అర్హులైన జర్నలిస్ట్ లకు మేలుజరుగుతుందన్నారు.జర్నలిజం విలువలు కాపాడేందుకు ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తమ యూనియన్ మద్దతిస్తుందని, అలాగే ప్రభుత్వము తీసుకోవాల్సిన అవసరమైన సంక్షేమ పధకాలతో ఇప్పటికే రాత పూర్వకంగా ప్రభుత్వము కోరగానే తాము లేఖ సమర్పించటం జరిగిందని వాసుదేవ నాయుడు పూర్ణచంద్రరావు లు తెలిపారు.

కాగా ఉమ్మడి రాష్ట్రంలో నే రెండవ యూనియన్ అయిన తమ యూనియన్ ఏ పి జే యు 35 వ వార్షికోత్సవ సంవత్సరాన్ని గత ఫిబ్రవరి 23న ప్రముఖ కూచిపూడి నాట్య కేంద్రం కూచిపూడిలో జరిగిన భారీ సభలో తమ యూనియన్ గౌరవాధ్యక్షులు మాజీమంత్రి, అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ జండా ఊపిరి లంచనంగా ప్రారంభించారని, త్వరలో తిరుపతిలో ప్రాంతీయ సభ నిర్వహించిన అనంతరం 35 వ మహాసభ అరకు లో నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

ప్రస్తుతం అమరావతి తాడేపల్లిలో వున్న రాష్ట్ర కార్యాలయం ఈనెల 23 వ తేదీన విజయవాడ సత్యనారాయణపురంలో ప్రారంభించనున్నట్లు వాసుదేవణా యుడు, పూర్ణచంద్ర రావు లు తెలిపారు. అమరావతి కాపిటల్ రీజియన్ కార్యాలయం కూడా అక్కడినుండే పనిచేస్తుందన్నారు.



చలాది పూర్ణచంద్ర రావు ప్రధానకార్యదర్శి



సం. జాలే వాసుదేవ నాయుడు అధ్యక్షులు.

# “నేషనల్ డెంగ్యూ డే ” సందర్భంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):–** యస్. రాయవరం మండలం సర్వసిద్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు , ర్యాలీ లు జిల్లా మలేరియా అధికారి కె .వరహాలు దొర ఆదేశాలు మేరకు “ నేషనల్ డెంగ్యూ దినోత్సవం”పురస్కరించుకొని అవగాహన సదస్సు లు, ర్యాలీ లు నిర్వహించామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్.ఎన్ వాసంతి తెలిపారు.అందులో భాగంగా జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి పి.జె.ఎం.అర్.పి.నాయుడు సూచనలు తో అన్ని గ్రామాల్లో ఆరోగ్య విస్తరణ అధికారి టి నాగేశ్వరరావు పర్యవేక్షణలో, పి.హెచ్.ఎన్...ఎం.రత్న సఖి , హెల్త్ సూపర్ వైజర్ ఎస్ ఎస్ వి ప్రకాష్. ఆధ్వర్యంలో సర్వసిద్ది ,ఎస్.రాయవరం, వాకపాడు గ్రామాల్లో లో కీటక జనిత వ్యాధులయిన డెంగ్యూ వ్యాధి ఈడిస్ ఈజిప్ట్ అనే టైగర్ దోమ కాటు వలన ఈ సీజన్ లో వస్తాయని జ్వరం ,తలనొప్పి, కనుగుడ్లు నొప్పి, ఒళ్ళు నొప్పులు, కండరాల నొప్పులు లక్షణాలుగా వుంటాయని కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవగాహన సదస్సు నిర్వహించి తదుపరి ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఈ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ అలాగే ఇంట్లో నిలువ వున్న నీటి పాత్రలపై మూతలు ఉంచుకోవాలని తద్వారా కీటక జనిత వ్యాధులకు కారణమైన దోమలను లార్వా దశలోనే సులభంగా అరికట్టవచ్చునని దీని కొరకు ఫ్రై డే..డ్రై డే సందర్భంగా మనం ప్రతి శుక్రవారం , శనివారం ,అదివారం నిర్వహించే యాంటీ లార్వా ఆపరేషన్ వలన నిల్వ నీటిలో వుండే అనగా ఫ్రిజ్ వెనుక తొట్టెలో, టైర్ లు లో, రుబ్బు రోళ్లు లో , ప్లాస్టిక్ డ్రమ్ములు లో , పాడుపడిన పాత్రలు , ఎయిర్ కూలర్ లు లో, కొబ్బరి చిప్పలు లో ,సిమెంట్ గోలల్లో , డ్రింక్ సీసాలు లో , పూల కుండీలు లో లార్వాలను గుర్తించి తక్షణం వాటిని నిర్మూలించవచ్చునని తద్వారా దోమల వృద్ధి నీ లార్వా దశలోనే అరికట్టగలమని అవగాహన కల్పించారు. తదుపరి అవగాహన ర్యాలీ లో లి1.తరిమేద్దాం ..తరిమేద్దాం. డెంగ్యూ వ్యాధి ని తరిమేద్దాం.బీ 2.దోమ కాటు..మనకు చేటుబీ 3.దోమలు లేని ఇల్లు....జ్వరాలు అక్కడ నిల్ బీ 4.నీటి నిల్వలు లున్న ఇల్లు ..దోమలకది పుట్టినిల్లుబీ అనే నినాదాలు తో హెల్త్ సూపర్వైజర్ ఎస్.ఎస్.వి.ప్రకాష్ ఆధ్వర్యంలోలి హెల్త్ అసిస్టెంట్ బి.ప్రేమ్ కుమార్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వీరితో పాటు ఆసుపత్రి సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ ఇందల హరినాథ్ ,స్టాఫ్ నర్సు వెంకట్ ,సచివాలయం హెల్త్ సెక్రటరీ లు, ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ఎస్కార్ట్ విధుల్లో అప్రమత్తత అత్యవసరం

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





**అనకాపల్లి/కైలాసగిరి (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్క్వార్టర్స్, కైలాసగిరి మైదానంలో శుక్రవారం జరిగిన స్టాఫ్ పరేడ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మన్మధరావు నేతృత్వంలో, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు గారి పర్యవేక్షణలో ఎస్పీ కి గౌరవ వందనం అర్పించారు. అనంతరం పరేడ్‌ను సమీక్షించి, సిబ్బందిని అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ “ఎస్కార్ట్ విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది అత్యధిక అప్రమత్తతతో వ్యవహరించాలి,” అని హితవు పలికారు. నిందితులను కోర్టు నుండి జైలుకు, జైలు నుండి కోర్టుకు తరలించే సందర్భాలలో అత్యుత్తమ భద్రతా ప్రమాణాలను పాటించాలని, వారు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకునే అవకాశమే లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

“తీవ్ర నేరాలకు పాల్పడిన నిందితుల విషయంలో వారి నేర చరిత్రను దృష్టిలో ఉంచుకుని మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి,” అని స్పష్టం చేశారు. గతంలో చోటుచేసుకున్న సంఘటనలను గుర్తుచేస్తూ, భవిష్యత్తులో అలాంటి తప్పులకు అవకాశం లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు.కార్యక్రమ అనంతరం సిబ్బంది సంక్షేమం పై దృష్టి సారించిన ఎస్పీ, వారి ఆరోగ్యం, ఉద్యోగ సంబంధిత అంశాలు, మరియు వ్యక్తిగత వినతులపై సానుకూలంగా స్పందించారు. వాటిని పరిశీలించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మరియు ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు లకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ ఎం.దేవ ప్రసాద్, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏవో ఏ.రామ్ కుమార్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు, రమణమూర్తి, అరవింద్ కిషోర్, సంజీవరావు, ఆర్ఎస్ఐ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటరీ మెడికల్ ఖర్చులకు వాసుపల్లి చేయూత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** వైసిపి ప్రభుత్వంలో ఆనందంగా ఉన్న వాలంటరీ వ్యవస్థ రోడ్డున పడేలా కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. లిగతంలో వాలంటరీగా పని చేసిన ఇంటి పెద్దదిక్కు అంగటి శ్రీనివాసరావు ను తీవ్ర అనారోగ్య పరిస్థితి తెలుసుకుని 27వ వార్డు వైసిపి నేతలతో కలిసి వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తక్షణమే సొంత నిధులు రూ.10,000 నగదును అందజేసి భరోసా కల్పించారు. 27వ వార్డు దొండపర్తి నెహ్రూ బజార్ 143 సచివాలయంలో అంగటి శ్రీనివాసరావు, ఆయన భార్య అంగటి పార్వతి దంపతులిద్దరూ వాలంటరీ ఉద్యోగాలు చేస్తూ కుటుంబం పోషించేవారు. కూటమి ప్రభుత్వం తొలగించడంతో ఉపాధి కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మరొక చేదు వార్త వారి కుటుంబాన్ని దిక్కుతోచని స్థితిలో నెట్టి వేసింది. కాళ్ల నొప్పులతో ఆసుపత్రికి వెళ్ళగా హిమోక్లిలీయా అంతు చెక్కిన వ్యాధి సోకిగా ఫ్యాక్టరీ ఇంజక్షన్ జీవితాంతం ఉపయోగించాలని డాక్టర్లు సూచించారు. ఇద్దరు చిన్నారులతో కుటుంబ పోషణ ఇబ్బంది పడుతూ దిక్కుతోచని పరిస్థితుల్లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అండగా నిలిచారు. ఆర్థిక సాయంతో పాటు మెడికల్ కు అవసరమైన సపోర్ట్ అందిస్తానని వారికి ధైర్యం కల్పించారులి. ఈ కార్యక్రమంలోజిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్,27వ వార్డ్ మాజీ డైరెక్టర్ వైస్సార్సీపీ విశాఖ జిల్లా సెక్టరీ పద్మనాభం అమ్మాజీ, 27వ వార్డ్ ప్రెసిడెంట్ నీలపు సర్వేశ్వర రెడ్డి, సౌత్ %ాజ% సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,మధు రెడ్డి,పిల్లి అజయ్ రెడ్డి,వి టీ కృష్ణ కుమార్,అంగతి కుమార్ ,సాగర్, మౌలేష్, గంగాధర్,రామరాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

# అనధికార వాణిజ్య దుకాణాల తొలగింపు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** విశాఖపట్నం సీతంపేట నుంచి గురుద్వారా వెళ్లే ప్రధాన రోడ్డులో అనధికారంగా నిర్వహిస్తున్న వాణిజ దుకాణాలను ద్వారకా ట్రాఫిక్ సిఐ మరియు పోలీస్ సిబ్బంది జీవీఎంసీ సిబ్బందితో కలిసి అనధికార దుకాణాలను తొలగించడం జరిగింది ఈ అనధికార దుకాణదారులు రోడ్డు ఇరువైపులా దుకాణాలు నిర్వహించడం వలన పాత చారులు నడిచేందుకు ఏర్పాటు చేసిన ఫుడ్ పాత్ ఆక్రమణకు గురై పాత చారులు రద్దీగా ఉన్న రోడ్డుపై నడవడం వల్ల పాత చారులు మరియు వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు ఈ ప్రమాదాలను క్రమబద్ధీకరించేందుకు ద్వారకా ట్రాఫిక్ సిబ్బంది మరియు జీవీఎంసీ సిబ్బంది అనధికార అక్రమ వాణిజ్య సముదాయాన్ని ఈరోజు తొలగించడం జరిగింది

## ఎన్నికల్లో ఇచ్చిన 50 సంవత్సరాలకే పింఛన్లు ఎప్పుడు ఇస్తారు సీఎం గారు

### వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు గబ్బాడి శేఖర్



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎన్నికల లో 50 సంవత్సరాలకే పింఛన్లు అందజేస్తారన్న ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి గారుఎప్పుడూ నెరవేరుస్తారని అల్లురు జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు గబ్బాడి శేఖర్ కోరారు ఎన్నికల ప్రచారంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాలకే అందరికీ పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చినా కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికై సంవత్సరం పూర్తి అవుతున్న నేటికీ నెరవేర్చలేని పరిస్థితి అని ఆయన విమర్శించారు. అసలు 50 సంవత్సరాల వారికి పెన్షన్లు నిజంగా ఈ ప్రభుత్వం మంజూరు చేస్తుందా అనే అనుమానం ప్రతి ఒక్కరు కలుగుతుందని ఆయన అన్నారు. ఇది ఎన్నికల హామీ వరకేనా అని ఎద్దేవ చేశారు. ఏడాది కాలముగా ఈ ప్రభుత్వం మోసం చేసిందని ఇప్పటికైనా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాల పెన్షన్ లు అర్హులైనఅందరికీ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జోన్ -4 లో చలివేంద్రాన్ని ప్రారంభించిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** విశాఖ నగరంలో మండుటెండలు విపరీతంగా ఉన్నందున వేసవి తాపానికి నగర ప్రజలు గురికాకుండా ఉండేందుకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ అన్ని జోన్లలో ప్రజల కొరకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని, ఈ వేసవి తపానికి నగర్ ప్రజల గురికాకుండా జీవీఎంసీ పలు పర్యావరణహిత పరమైన చర్యలను చేపడుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జోన్ -4 లో గల జీవీఎంసీ ప్రధాన కార్యాలయ సమీపంలో పర్యావరణహిత చలివేంద్రాన్ని ప్రారంభించారు.

ప్రారంభించిన చలివేంద్రానికి వచ్చిన ప్రజలకు చల్లని తాగునీటిని స్వయంగా మేయర్ అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవిలో మండుటెండలకు భూమి వేడెక్కి నగర ప్రజలను ఒకరివెక్కిరి చేస్తుందన్నారు. ఇప్పటికే జీవీఎంసీ అన్ని జోన్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసిందని ,జీవీఎంసీ తో పాటు



పలు స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని, నగర ప్రజలు వేసవి తాపానికి గురికాకుండా ఇటువంటి చలివేంద్రాలని మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి ప్రజలకు చల్లని తాగు నీటిని అందించాలని మేయర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల నేపథ్యంలో విశాఖ నగరంలో పచ్చదనాన్ని అభివృద్ధి చేసే పథంలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చెట్లను పెంచుతూ, ప్రతి భవనంపై పచ్చదనాన్ని పెంపొందిస్తూ ఈ నగర చల్లని వాతావరణానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని, తద్వారా వేసవి తాపానికి నగర ప్రజలు గురికాకుండా ఆరోగ్యంగా జీవించగలరని విశాఖ నగర మేయర్ గా ఈ నగర అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాను అన్నారు.

ఈ కార్యక్రమంలో 76 వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, ఆఫీస్ ఇంచార్జ్ సహాయక ఇంజనీర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

2nd pages111.qxd 5/16/2025 7:51 PM Page 8






# కుర్రాడి సెంచరీ.. చాహల్ హ్యాట్రిక్.. ఎన్నో ఉత్కంఠ పోర్లు

## నేటి నుంచి ఐపీఎల్ 2025వ సీజన్ పునః ప్రారంభం



ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2025 సీజన్ మరింత జోష్‌తో పునఃప్రారంభానికి సిద్ధమైంది. మే 17 నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , కోల్‌కతాల మధ్య పోరుతో తదుపరి మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల తో మధ్యలోనే ఆగిపోయిన ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ ఎన్నో సంచలనాలు నమోదయ్యాయి. 14 ఏళ్ల కుర్రాడి రికార్డు సెంచరీ.. చాహల్ హ్యాట్రిక్.. ఇలా ఎన్నో అద్భుతాలు చోటుచేసుకున్నాయి. వాటిల్లో కొన్నింటిని గుర్తుచేసుకుంటే..

**అంచనాలు లేకుండా.. ఆశ్చర్యపరిచి..**

గత కొన్ని సీజన్లుగా ఎప్పుడూ ఎలాంటి అంచనాలు లేని జట్లు ఈ సారి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉత్తమ ప్రదర్శనతో టాప్‌లోకి దూసుకొచ్చాయి. అవే పంజాబ్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్. పంజాబ్ ఇప్పటి వరకూ 7 విజయాలతో ప్లేఆఫ్స్‌నకు మరింత చేరువ కాగా.. దిల్లీ కూడా ఆరు విజయాలతో రేసులో ఉంది.

**కుర్రాడు కుమ్మేశాడు..**

14 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లో అరంగేట్రం చేసి సంచలనం సృష్టించిన టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ తొలి సీజన్‌లోనే రికార్డుల వరద పారించాడు. 2025 సీజన్ అంటేనే.. అతడి శతకమే అన్నట్లు తనదైన ముద్ర వేశాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ (101బీ 38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్స్‌లు) వీర విహారం చేశాడు. 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్న ఈ టీనేజర్.. 35 బంతుల్లోనే శతకం బాదేశాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన తొలి భారత క్రికెటర్‌గా.. ఓవరాల్‌గా గేల్ తర్వాత రెండో వేగవంతమైన సెంచరీ చేసిన బ్యాటర్‌గా ఎన్నో రికార్డులు నెలకొల్పాడు.

**హ్యాట్రిక్ వీరుడు చాహల్..**

ఈ సీజన్‌లో తొలి హ్యాట్రిక్ నమోదు చేసి.. క్లాస్ ఆటతీరే శాశ్వతమని నిరూపించాడు పంజాబ్ కింగ్స్ స్పిన్నర్ చాహల్. చెన్నైపై ఈ ఘనత సాధించి.. ఐపీఎల్‌లో రెండుసార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన బౌలర్ల జాబితాలో చేరిపోయాడు.

**సూపర్ ఓవర్.. ఉత్కంఠ పోర్లు..**

ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ ఉత్కంఠ పోర్లకు కొదవేమీ లేదు. సన్ రైజర్స్ 245 పరుగులను కూడా ఛేదించి విజయం నమోదు చేయగా.. రాజస్థాన్, దిల్లీ మధ్య జరిగిన ఓ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. ఇందులో దిల్లీ విజయం నమోదు చేసి.. చివరి బంతి వరకూ పోరాడితే గెలుపు మనదే అంటూ నిరూపించింది.

**అద్భుతంగా తిరిగి పుంజుకుని..**

అప్పటి వరకూ ఆడిన తొలి ఐదు మ్యాచ్‌లో నాలుగు అపజయాలు నమోదు చేసిన జట్టు అది. మరోసారి పేలవ ప్రదర్శనతో నిరాశపరిచిన ఆ జట్టు.. ఆ తర్వాత వరుసగా ఆరు విజయాలు నమోదు చేసి అనూహ్యంగా ప్లేఆఫ్స్ రేసులోకి దూసుకొస్తుందని ఎవరైనా నమ్మగలరా..? ఆ జట్టే ముంబయి ఇండియన్స్. ఈ సీజన్‌లో అద్భుతంగా పుంజుకున్న ఆ జట్టు గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే. అద్భుత ప్రదర్శనతో మరోసారి టైటిల్ వేటలో ముందుకుసాగుతోంది హార్దిక్ సేన.

**సరిహద్దుల్లో ఉద్రిక్తతలు..**

భారత్–పాక్ మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఐపీఎల్‌పైనా ప్రభావం చూపించాయి. దీంతో ధర్మశాల వేదికగా ఈ నెల 8న జరిగిన మ్యాచ్ మధ్యలోనే ఆగిపోయింది. ఫ్లడ్‌లైట్లను ఆపేసి.. ప్రేక్షకులను, ఆటగాళ్లను అక్కడి నుంచి సురక్షితంగా తరలించారు. ఆ తర్వాత పరిస్థితుల కారణంగా ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేసి తిరిగి మే 17 నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో మరోసారి అభిమానులకు క్రికెట్ మజాను పంచేందుకు ఈ పొట్టి సమరం సిద్ధమైంది. మరి ఈ పోరులో ఏ జట్టు టైటిల్ విజేతగా నిలుస్తుందో చూడాలి మరి.

# టెస్ట్ కెప్టెన్‌గా రవీంద్ర జడేజా బెటర్: అశ్విన్



**ఇంటర్నెట్ డెస్క్:** టెస్ట్ ఫార్మాట్‌కు రోహిత్ శర్మ తన రిటైర్‌మెంట్ ప్రకటించిన నేపథ్యంలో తదుపరి కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. కానీ అశ్విన్ అనూహ్యంగా రవీంద్ర జడేజాను సారథిగా ఎంపిక చేస్తే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశాడు.

ఇంగ్లండ్‌లో టీమ్‌ఇండియా పర్యటనకు ముందు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ( రిటైర్‌మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశారు. ఈ నేపథ్యంలో తర్వాత టెస్ట్ కెప్టెన్ ఎవరనే విషయంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ రేసులో శుభ్‌మన్ గిల్ , జస్ప్రీత్ బుమ్రా పేర్లే ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ అశ్విన్ అనూహ్యంగా టెస్ట్ కెప్టెన్‌గా తన ఎంపిక సీనియర్ ఆటగాడైన రవీంద్ర జడేజా అని తన యూట్యూబ్ ఛానల్లో అన్నాడు.

ఇంగ్లండ్‌లో పర్యటించనున్న భారత జట్టును సెలక్టర్లు మే చివరి వారంలో ప్రకటించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ స్థానాన్ని కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ భర్తీ చేస్తాడని క్రీడావర్గాలు భావిస్తున్నాయి. పలువురు మాజీ క్రికెటర్లేమో కెప్టెన్సీ పగ్గాలు బుమ్రాకు అప్పగిస్తే బాగుంటుందని తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ కూడా బుమ్రా సరైన ఎంపిక అవుతాడని అంగీకరిస్తూనే, 'వైల్డ్ కార్డ్'గా రవీంద్ర జడేజాకు రెండేళ్లు టెస్ట్ కెప్టెన్సీ అప్పగిస్తే బాగుంటుందని తన యూట్యూబ్ ఛానల్‌లో అన్నాడు.

యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటర్ అని అశ్విన్ కొనియాడాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాంచీ, ధర్మశాలల్లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచుల్లో అద్భుత ప్రదర్శన చేశాడని గుర్తుచేశాడు. అయితే ప్రస్తుత ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అందించడం సబబు కాదన్నాడు. తనను తాను నిరూపించుకోవడానికి అతడు దేశవాళీ క్రికెట్ మీద కూడా దృష్టిపెట్టాలి అని సూచించాడు. 'ప్రస్తుతం టీమ్‌ఇండియాలో రవీంద్ర జడేజా సీనియర్ ఆటగాడు. అతడికి కనీసం రెండేళ్లు సారథ్య బాధ్యతలు అప్పగించాలి. ఒక కొత్త వ్యక్తిని కెప్టెన్ చేయాలనుకుంటే.. రెండేళ్లు అతడు జడేజా మార్గదర్శకత్వంలో శిక్షణ పొందేలా చూడాలి. అంతలోపు ఆ వ్యక్తి వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహించాలి. ఇది నా వైల్డ్‌కార్డ్ ఎంపిక' అని అశ్విన్ అన్నాడు.

అలాగే ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ ప్రదర్శన గురించి కూడా మాట్లాడాడు. 'గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్స్‌నకు చేరుకుంటుందని నేను అనుకుంటున్నా. అదే జరిగితే గిల్ కెప్టెన్ అయ్యేందుకు మార్గం సుగమం అవుతుంది. కానీ నా ఉద్దేశంలో కెప్టెన్సీ అంటే.. ముఖ్యంగా టెస్టుల్లో ఏదో ఒక సీజన్‌లో రాణించడం కాదు. నాయకుడు అనే వ్యక్తి ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఏం జరుగుతుందో కూడా తెలుసుకోవాలి' అని అశ్విన్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

# సమంత రాజ్‌లపై రూమర్స్.. స్పందించిన మేనేజర్



**ఇంటర్నెట్ డెస్క్:** తన నిర్మాణంలో వచ్చిన 'శుభం' సినిమా విజయాన్ని అందుకున్న సందర్భంగా నటి సమంత షేర్ చేసిన కొన్ని ఫొటోలు వైరలైన విషయం తెలిసిందే. వాటిలో దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి దిగిన పిక్ నెట్టింట తెగ షేర్ అయింది. దీంతో వీరిద్దరిపై రూమర్స్ మరోసారి జోరందుకున్నాయి.

వీరిద్దరూ కలిసి భవిష్యత్తులో అడుగులు వేసేందుకు ప్లాన్ చేస్తున్నారంటూ కొన్ని ఆంగ్ల మీడియాల్లో కథనాలు వచ్చాయి. తాజాగా వీటిపై సమంత మేనేజర్ స్పందించారు. అవన్నీ రూమర్స్ మాత్రమేనని వాటిని ఖండించారు. ఇక మరోవైపు రాజ్ తన భార్యకు ఇప్పటికే విడాకులు ఇచ్చినట్లు కూడా ఆంగ్ల మీడియా తమ కథనాల్లో పేర్కొంది.

**'శుభం' విజయంతో ఆనందంలో సమంత..**

సమంత ప్రస్తుతం నిర్మాతగా తన తొలి సినిమా 'శుభం' విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ చిత్రానికి రాజ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. దీంతో వీరిద్దరూ కలిసి ఈ సినిమా విజయాన్ని ఎంజాయ్ చేస్తున్నారు.

# ట్రంప్ ముఖాన డంప్!

- గిఫ్ట్ పేరిట ట్రంప్‌కు విమానం అంటగట్టారు
- మేపలేక 'తెల్ల ఏనుగు'ను తెలివిగా వదిలించుకున్నారు
- ఇదీ ఖతార్ 'రాజ విమానం' కథ



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి లబ్ధి పొందడానికే ఖతార్ అత్యంత విలాసవంతమైన విమానాన్ని ఆయనకు బహుమతిగా ఇస్తోందని ఊహాగానాలు వినిపించినా ఈ వ్యవహారం వెనక అసలు కారణం.. ఖతార్ రాజవంశీయులకు ఆ విమానంతో అవసరం తీరిపోవడం!. నిజానికి వారు 2020లోనే ఆ విమానాన్ని అమ్మకానికి పెట్టారు. కానీ, కొనుగోలు దారు దొరక్క విక్రయంలో విఫల మయ్యారు. తమకు అవసరం లేని ఆ 'చెత్త' విమానాన్ని ఇప్పుడు ట్రంప్ ముఖాన 'డంప్' చేస్తున్నారు కనుక వారికి నిర్వహణ ఖర్చులు, స్టోరేజి వ్యయం బాగానే తగ్గుతాయని వైమానికరంగ నిపుణులు అంటున్నారు. 'ఒక దెబ్బకు రెండు పిట్టలు' అన్నట్టు.. అలా అటు ఖతార్ రాజకుటుంబానికి ఖర్చు తగ్గింది, ఇటు ట్రంప్ కూడా ఫ్రీ గిఫ్టుతో ఉబ్బి తబ్బిబ్బవుతున్నారు. మొత్తానికి ఖతార్ ఒక బోయింగ్ 747 జంబో పీడను ఇలా వదిలించుకుంది.

ఇంకా ఇలాంటివే మరో రెండు విమానాలు దాని దగ్గరున్నాయి. పరిమాణంలో పెద్దవైన, సుందరంగా అలంకరించిన, వాడకపోయినా నిరంతరం సరైన స్థితిలో (కండిషన్లో) ఉంచాల్సిన, ఇంధనం విపరీతంగా తాగే, పూర్తిగా వ్యక్తిగత అవసరాలకు ఉద్దేశించిన ఇలాంటి విమానాలకు డిమాండ్ పడిపోయిందని తాజా ఉదంతం చాటుతోంది. బహిరంగ మార్కెట్లో ప్రస్తుతం ఈ విమానాలను కొనేవారు లేరు. అందుకే రాజ కుటుంబాలు, ఆయా దేశాల ప్రభుత్వాలు దశాబ్ద కాలంగా ఈ 'తెల్ల ఏనుగు'లను వదిలించుకునే పనిలో ఉన్నాయి.

ఇతర ఆధునిక దేశాల మాదిరిగానే ఖతార్ కూడా ప్రస్తుతం నాజూకైన, బహుళ ప్రయోజనకర, ఆర్థిక అంశాలు కలిసొచ్చే, అధికారిక ప్రయాణాలకు అనువుగా ఉండే విమానాల వైపు మొగ్గు చూపుతోందని దుబాయ్ కేంద్రంగా పనిచేసే ఏవియేషన్ కన్సల్టింగ్ సంస్థ 'బీఏఏ & పార్టనర్స్' మేనేజింగ్ డైరెక్టర్ లైనస్ బాయర్ 'ఫోర్బ్స్'కు వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడికి బోయింగ్ 747–8 విమానాన్ని ఖతార్ అప్పగించడాన్ని ఓ 'సృజనాత్మక పరిష్కార వ్యూహం'గా, 'ఆకాశంలో పోటాపోటీ బలప్రదర్శన అనే గతించిన నమూనాకు వీడ్కోలు'గా బాయర్ అభివర్ణించారు.

**అంతా 'ఆయిల్ అండ్ గ్యాస్' మహిమ!**

సౌదీ అరేబియా పక్కనే పర్షియన్ సింధుశాఖలో సుమారుగా అమెరికాలోని కనెక్టికట్ రాష్ట్ర భూభాగం సైజులో ఉంటుంది ఖతార్ ద్వీపకల్పం. చమురు, సహజ వాయువు నిక్షేపాలు తెచ్చిపెట్టిన సంపద ఈ దేశాన్ని తలసరి జీడీపీ పరంగా ప్రపంచంలోనే నాలుగో స్థానంలో నిలబెట్టింది. అటు ఖతార్ పాలకులనూ ఆగర్భ శ్రీమంతులను చేసింది. అలా ఖతార్ ఎమిర్ తమిమ్ బిన్ హమద్ అల్ థాని కుటుంబం సిరి సంపదలతో అలరారుతోంది. దీంతో దాదాపు డజను ఎయిర్ బస్, బోయింగ్ విమానాల శ్రేణిని థాని కుటుంబం సమకూర్చుకుంది. కొద్దిమంది వ్యక్తులు విలాసవంతమైన ప్రయాణాలు చేయడానికి వీలుగా ఆ విమానాలకు మార్పులు చేయించారు.

ఇవి కాకుండా రాజ కుటుంబానికి చిన్నపాటి బంబార్డియర్, డసాల్ట్ బిజినెస్ జెట్స్ ఎలాగూ ఉన్నాయి. ట్రంప్ కు బహూకరించిన 747 విమానం తోకపై 'ఏ7–హెచ్బీజే' అని ఉంటుంది. 2007 నుంచి 2013 వరకు ఖతార్ ప్రధానమంత్రిగా వ్యవహరించిన హమద్ బిన్ జసిమ్ బిన్ జబర్ అల్ థాని పేరులోని తొలి మూడు పదాల ప్రథమ అక్షరాలను 'హెచ్బీజే' స్ఫురింపజేస్తుంది.

ప్రస్తుతం ఖతార్ 'రాజ' విమానాల శ్రేణిలో ఉన్న మూడు 747–8 విమానాల్లో ఈ విమానం ఒకటి. 'ఖతార్ అమీరీ ఫ్లైట్' సంస్థ దీని నిర్వహణను చూస్తోంది. 13 ఏళ్ల కిందట 2012లో కొనుగోలు చేసినప్పుడు ఈ విమానం ఖరీదు 367 మిలియన్ డాలర్లు. అంటే రూ.3,130 కోట్లు. కొన్న తర్వాత మూడేళ్లపాటు వందల కోట్లు కుమ్మరించి విమానం లోపలి స్వరూపాన్ని (ఇంటీరియర్) సుందరంగా తీర్చిదిద్దారు. సాధారణ బోయింగ్ 747–8 విమానంలో 467 మంది ప్రయాణించవచ్చు. కానీ 'ఎగిరే ప్యాలెస్'గా అభివర్ణిస్తున్న 'హెచ్బీజే'లో 89 మంది మాత్రమే ప్రయాణించేలా మార్పులు చేసి హంగులు అద్దారు. రెండు పడక గదులు, వినోద గది, సమావేశ గదులు అందులో ఉన్నాయి.

**ఎగిరితే గంటకు రూ.20 లక్షల ఖర్చు!**

బోయింగ్ తయారుచేసే 747 సిరీస్ విమానాలు 1970 నుంచి ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నాయి. వైమానిక దూర ప్రయాణాలను అవి ఎక్కువ మందికి అందుబాటులోకి తెచ్చాయి. అయితే పెరుగుతున్న ఇంధనం ధర ఆకాశవీధిలో ఈ నాలుగు భారీ ఇంజిన్ల విమానం ప్రయాణాన్ని వ్యయభరితంగా మార్చింది. 'కార్పొరేట్ జెట్ ఇన్వెస్టర్' అంచనా ప్రకారం 747–8 వీఐపీ వెర్షన్ విమానాన్ని ఆపరేట్ చేయడానికి గంటకు 23 వేల డాలర్లు (రూ.20 లక్షలు) ఖర్చవుతుంది. వ్యయభారం తట్టుకోలేక గత దశాబ్ద కాలంగా పలు విమానయాన సంస్థలు బోయింగ్ 747, నాలుగు ఇంజిన్ల ఎయిర్ బస్ ఏ340 విమానాలను సేవల నుంచి తప్పిస్తున్నాయి. వీటి బదులుగా రెండు ఇంజిన్లు గల వెడల్పాటి బోయింగ్ 787, ఎయిర్ బస్ ఏ350 విమానాలపై ఆధారపడుతున్నాయి. నాలుగు ఇంజిన్ల 747 సిరీస్ విమానాలు ఇంధనాన్ని విపరీతంగా తాగుతాయి!.

ఈ 'ఎగిరే భవనాలు'ను ఒక్క ఖతారే కాదు.. సౌదీ అరేబియా, బ్రూనై, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, జర్మనీ కూడా క్రమంగా వదిలించుకుంటున్నాయి. తక్కువ ఇంధన సామర్థ్యం అటుంచి పెద్ద విమానాలతో భద్రతాపరమైన సమస్యలున్నాయని, వాటిని పెద్ద లక్ష్యాలుగా ఎంచుకునే ప్రమాదం ఉందని ఏరోడైనమిక్ అడ్వైజరీ మేనేజింగ్ డైరెక్టర్ రిచర్డ్ అబౌలాఫియా చెప్పారు. పెద్ద విమానాలు దిగాలంటే పొడవైన రన్ వేలు కావాలని, దాంతో ఆ విమానాల వినియోగం పరిమితమేనని వివరించారు. సన్నటి విమానాలకైతే చాలా ఎయిర్ పోర్టులు, సంప్రదాయ బిజినెస్ జెట్స్ అయితే మరిన్ని విమానాశ్రయాలు అందుబాటులో ఉంటాయన్నారు. 2020లో మార్కెట్లో అమ్మకానికి పెట్టడానికి ముందు ఐదేళ్లలో ఖతారీ విమానం ప్రయాణించింది మొత్తం కలిపి 1,059 గంటలే.

ఇక ఖతార్ దగ్గరున్న మిగతా రెండు వీఐపీ 747–8 విమానాల్లో ఒకదాన్ని పూర్తిగా క్రియాశీల సేవల తప్పించారని లైనస్ బాయర్ తెలిపారు. 2018లో ఖతార్ ఇలాంటి 747–8 విమానాన్నే తుర్కియే అధ్యక్షుడు రిసెప్ తయ్యిప్ ఎర్డోగన్ కు కూడా ఇచ్చింది. మరో పాత 747–ఎస్పీ విమానాన్ని ఓ అసెట్ మేనేజ్మెంట్ సంస్థకు అప్పగించగా దాన్ని ఆ సంస్థ స్టోరేజికి తరలించింది. ఇలాంటి ఉదాహరణలు బోలెడు. సౌదీ యువరాజు సుల్తాన్ బిన్ అబ్దులజీజ్ అల్ సాద్ 2011లో మరణించాడు. అతడి మరణానికి ముందు ఓ విలాసవంతమైన 747–8 విమానాన్ని అతడి కోసం సేవల్లోకి తీసుకున్నారు. కేవలం 42 గంటలే ప్రయాణించిన ఆ విమానాన్ని చివరికి 2022లో తుక్కు కింద ముక్కలు చేశారు. ప్రస్తుతం సౌదీలో రాజకుటుంబ ఉపయోగంలో ఉన్న 747 విమానాల శ్రేణిని ఒకే ఒక విమానానికి కుదించారు. సౌదీ యువరాజు మఃహమ్మద్ బిన్ సాల్మన్ ప్రస్తుతం బోయింగ్ 737, 787–8 వంటి చిన్న విమానాలు వినియోగిస్తున్నారు.

అయితే లోపల ఖాళీ ప్రదేశం అధికం కనుక బోయింగ్ 747–8లకు సరకు రవాణా (కార్గో) రంగంలో మంచి డిమాండ్ ఉంది. 2023లో కర్మాగారం నుంచి బయటికొచ్చిన చివరి 747–8తో కలిపి బోయింగ్ ఇప్పటివరకు మొత్తం 155 విమానాలను విక్రయించగా వాటిలో రెండొంతులు సరకు రవాణాలోనే నిమగ్నమయ్యాయి. కేవలం కొద్ది మంది దూర ప్రయాణాల కోసమని స్వరూపం పరంగా, యాంత్రికంగా, కస్టమ్ ఇంటీరియర్స్ పరంగా మార్పులు చేసిన ఖతారీ 747–8 విమానాలను కార్గో విమానాల రూపంలోకి తేవడం కష్టమని బాయర్ అభిప్రాయం వెలిబుచ్చారు. ఇక బహుమతిగా ట్రంప్ స్వీకరిస్తున్న ఖతార్ విమానాన్ని పరికిస్తే... భద్రతపరమైన నిబంధనలను సడలిస్తే తప్ప... ఆ విమానాన్ని విడదీసి పునర్నిర్మించడానికి కనీసం ఐదేళ్లు పడుతుందని రిచర్డ్ అబౌలాఫియా అంచనా. అంటే అప్పటికి అధ్యక్షుడిగా ట్రంప్ రెండో విడత పుణ్యకాలం... ఆ విమానంలో తిరగాలనే ఆయన బులపాటం తీరకుండానే ముగిసిపోతుంది!

# అనకాపల్లి జోన్‌కు తాగునీటికి 16.35 కోట్లు నిధులు మంజూరు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అనకాపల్లి గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ పబ్లిక్ వర్క్స్ సూరిశెట్టి శేఖర్ అధికారుల తో కలిసి ఈ ప్రాంతాలను పరిశీలించి కేటాయించిన నిధులతో పనులు ప్రారంభించాలని అధికారులు ను ఆదేశించారు. పనులు విషయంలో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని చెప్పారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మనిషికి 135 లీటర్లు మంచినీరు సరఫరా చేయాలని ఇప్పటివరకు 70 లీటర్ల మాత్రమే మంచినీరు సరఫరా అవుతుంది అని ఈ పనులు పూర్తి అయితే 1 వ్యక్తికి 135 లీటర్లు మంచినీరు అందించవచ్చు అని అన్నారు జీవీఎంసీ జోన్స్ 7 తుమ్మపాల ప్రాంతం హెడ్ వాటర్ వర్క్స్ నుండి వుడ్ పేట ఎలివేట్ సర్వీస్ రిజర్వాయర్ వరుకు 500 ఎం ఎం ఎ సి పంపింగ్ మెయిన్ డి ఐ కే 9 తో అమర్చడానికి మూడు కోట్ల 30 లక్షల రూపాయలు నిధులు, అనకాపల్లి గవరపాలెం సంతబైల సమీపంలో పైప్ లైన్లతో సహా లక్ష లీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ నిర్మాణానికి (4.55) నాలుగు కోట్ల 55 లక్షలు, లక్ష్మీదేవి పేట వద్ద పైప్లైన్ తో సహా1000 కే ఎల్ ఈ ఎస్ ఎస్ ఆర్ నిర్మాణానికి.మూడు కోట్ల 50 లక్షలు నిధులు, హెడ్ వాటర్ వర్క్స్ వద్ద పంపింగ్ అమరికతో సహా 500 కేఎల్ సంప్ కమ్ పంపు హౌస్ నిర్మాణానికి రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు, కొండ కొప్పాక దగ్గర సంప్ కమ్ పంప్ హౌస్ పైపులైన్లు & పంపింగ్ ఏర్పాట్లతో సహా 500 కే ఎల్ జి ఎల్ ఎస్ ఆర నిర్మాణానికి రెండు కోట్ల 50 లక్షలు నిధులు. మంజూరయ్యాయి అనకాపల్లి చిన్నబాబు కాలనీ వాటర్ వర్క్స్ నందు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులను మరియు పంపు హౌస్ ను అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పరిశీలించారు.

# అవగాహన సదస్సు - గంజాయి వ్యాపార నివారణపై ప్రజలకు సూచనలు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):–** రూరల్ సి ఐ శ్రీమతి రేవతమ్మ మరియు గోలుగొండ ఎస్ఐ రామారావు నేతృత్వంలో శక్తి బృందం సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించబడింది ఆమె తెలిపారు.ఈ గ్రామం ఏజెన్సీ ప్రాంతానికి ముఖ ద్వారంగా ఉండటం తో, గంజాయి వ్యాపారం ఎక్కువగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలకు గంజాయి వలన కలిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలు గురించి వివరించి, వారి జీవితాలలో ఇందువల్ల కలుగుతున్న నష్టాలను వివరించారు.ఈ సమావేశంలో సైబర్ మోసాలపై జాగ్రత్తలు, మహిళలపై జరిగే నేరాలను నివారించే మార్గాలు, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మహిళల భద్రత కోసం రూపొందించబడిన "శక్తి యాప్" ను ప్రతి ఒక్క మహిళ తప్పక డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఇది అత్యవసర పరిస్థితుల్లో రక్షణ కల్పించగలదని తెలియజేశారు. ఈ సందర్భంగా గంజాయి వ్యాపారంలో ఉన్నవారందరికీ గట్టిగా హెచ్చరికలు జారీ చేయబడ్డాయి.చట్ట విరుద్ధంగా గంజాయి సాగు, రవాణా, నిల్వ లేదా సరఫరా చేసిన వారిపై అలాంటి వారిని ఆశ్రయిస్తున్నవారు,

వారితో స్నేహం లేదా సంబంధం కొనసాగిస్తున్నవారు,గంజాయి రవాణాకు తమ వాహనాలు లేదా ఇతర సహాయం అందిస్తున్నవారిపైనా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అధికారులు స్పష్టం చేశారు.అదే క్రమంలో గంజాయి వ్యవహారాల్లో నేరుగా లేదా పరోక్షంగా పాల్గొనేవారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి, వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ ప్రారంభించబడుతుందని తెలియజేశారు.

అంతేకాకుండా, గ్రామస్థులు చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించి, గ్రామాన్ని నేరరహితంగా మార్చడంలో భాగస్వాములవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com